# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 7 | జూన్, 2026 | పుటలు 28

## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2-4 | సమాజ వార్తవాహిని |
| 5-7 | కీర్తి కిరీటాలు |
| 8 | సంపాదకీయం |
| 8 | ముఖాముఖీ |
| 9-11 | బహిరంగ వేదిక |
| 12-13 | ఆలంబన క్షేత్రం |
| 14 | ఆంధ్ర ప్రదేశ్ |
| 15 | మహారాష్ట్ర |
| 15 | ఒడిశా |
| 16-17 | కలం స్నేహితులు |
| 18 | వివాహ వేదిక |
| 19 | ప్రతిభాస్థలి |
| 19 | మన యూట్యూబర్లు |
| 20 | వ్యవస్థాపక సీమ |
| 20 | ఆరోగ్యమస్తు |
| 21-22 | ఐక్యవేదిక విశేషాలు |
| 23-28 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## శిష్టకరణం లేఖ

శిష్టకరణ కుల సమగ్ర సమాచారదర్శిని
బహుళ ఉపయుక్త విషయ ప్రదాయిని
ప్రతిమాస తొలి భానువార ఉదయిని
విశ్వవ్యాప్త వార్తా వెలుగు రేఖ.. శిష్టకరణం లేఖ
సమాజ వార్తావాహినితో సామాజిక హితుల విశేషాలు
వివిధరంగాలలో అవార్డులందుకొన్న వారి విశేష కీర్తికిరీటాలు
సంపాదకీయమున వర్తమాన అంశముల విశేష విశ్లేషణలు
విశిష్ట వ్యక్తుల ప్రశ్నావళి తో వివరణాత్మక ముఖాముఖి
బహిరంగవేదికలో స్థానికతతోడ జాతీయాంతర్జాతీయ సమాచారస్రవంతులు
ఆలంబన క్షేత్రమందున ధాతృమూర్తుల దత్తాంశములు
సౌభ్రాతృత్వ పుట యందు సకల రాష్ట్రీయ ప్రతిభా పురస్కారాంశములు
వ్యవస్థాపక సీమలో విద్యా, వాణిజ్య వృత్తి నైపుణ్య సంస్థల స్థాపనా పరిచయములు
ప్రతిభాస్థలిలో సాహిత్య, సాంస్కృతిక, కళారంగ నిష్ణాతుల నివేదనలు
వివాహవేదికలో భావి వధూవరుల పరిచయ వివరణలు
ఆరోగ్యాన్ని పెంపొందించే అనేక విశేషాల సముదాయం ఆరోగ్యమస్తు
శిష్టకరణ కుల శ్రేష్ఠుల చరిత్రాంశం భువన కరణం
ఎన్నని చెప్పను? ఏమని చెప్పను?
ఐక్యవేదిక విశేషాలు, ప్రత్యేక సంచిక ద్వారా శిష్ట కరణ కులపుట్టుపూర్వోత్తరాలు..
ఇంకా అనేకానేక విషయాలతో అలరించే...
అపురూప లేఖ...అదే మన శిష్టకరణం లేఖ..

*-రఘుపాత్రుని వెంకట రమణమూర్తి*

*విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శి తెరవే శ్రీకాకుళం.*

## కొన్ని అస్వీకారాలు

ఈ పత్రిక శిష్టకరణ సంఘానికి చెందిన ఒక స్వచ్ఛంద బృందం, శిష్టకరణం డిజిటల్ టీమ్ వారి ప్రచురణ. ఒక స్వచ్ఛంద గ్రూపు ప్రచురణగా, ఏ ఇతర అసోసియేషన్ తో ఎలాంటి అనుబంధం లేకపోగా, ఇది వాస్తవానికి, మన సమాజంయొక్క అన్ని అసోసియేషన్ లు మరియు గ్రూపుల నుంచి అప్ డేట్ లను మీకు తీసుకురావడానికి ప్రయత్నిస్తుంది.

ఈ పత్రికకు సంబంధించిన ఒక అంశం, చట్టబద్ధమైన నమోదు (రిజిస్ట్రేషన్) చేయడం గురుంచి చూస్తున్నాం. మా ప్రాథమిక అంచనా ప్రకారం ఈ పత్రికకు, 4 ముఖ్య కారణాల వల్ల, రిజిస్ట్రేషన్ అవసరం లేదు: (1) ఇది ఒక అంకాత్మక పత్రిక (డిజిటల్ మ్యాగజైన్), దీని కొరకు ప్రస్తుతం ఎలాంటి ప్రభుత్వ నిబంధనలు లేవు, (2) ఇది ముద్రిత పత్రిక కాదు, దేనికైతే RNI (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్పేపర్స్ ఫర్ ఇండియా) యొక్క ఆమోదం అవసరం అవుతుంది (3) ఇది వాణిజ్య కార్యకలాపం కాదు, కేవలం మన సంఘం సభ్యుల సహకార స్వచ్ఛంద ప్రయత్నం, మరియు (4) ఇది ప్రైవేట్ ప్రసరణ కొరకు మాత్రమే, అంటే ఇది శిష్టకరణం సంఘ సభ్యులకు మాత్రమే ఉద్దేశించబడింది. అయితే, ఈ విషయంలో మేం సలహా తీసుకొనేందుకు సిద్ధంగా ఉన్నాం. స్పష్టత ఉంటె అన్ని చట్టబద్ధమైన ఆవశ్యకతలకు కట్టుబడి ఉంటామని పునరుద్ఘాటిస్తున్నాం.

ఇక ఇందులో ప్రచురించిన విషయాలకు వస్తే, ప్రతి విషయమూ, ప్రకటనలతో సహా, పబ్లిషింగ్ టీమ్ కు ఎలాంటి వాణిజ్య ప్రయోజనం లేకుండా ప్రచురింప బడుతుంది. ప్రతి విషయం మన సంఘ సభ్యుల నుంచి స్వచ్ఛందంగా వచ్చినవే, లేదా న్యూస్ మీడియా మరియు సోషల్ మీడియా (ఫేస్ బుక్, వాట్సాప్ వగైరా) లాంటి పబ్లిక్ డొమైన్ లో ఉన్న వనరుల నుంచి వచ్చినవి మాత్రమే.

ఏ విషయం మీదైనా మీకు ఏవైనా అభ్యంతరం ఉన్నట్లయితే, దయచేసి ఐక్యవేదిక డిజిటల్ టీమ్ ని సంప్రదించండి (వారి వివరాలు చివరి పేజీలో).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు

1) ఎమ్మెల్యే చే ప్రతిభావంతుల విద్యార్థులకు సత్కారం



గౌ. బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బేబీ నాయన చే మొన్న వెలువడిన 10 వ తరగతి ఫలితాలలో నియోజకవర్గస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 26 మంది విద్యార్థులకు సత్కరించడమైనది. దీనిలో భాగంగా శిష్టకరణ ఆణిముత్యం చిరంజీవి వెదుళ్ళ వలస ఓం ప్రకాష్ కు జరిగిన సత్కారం.

2) బొబ్బిలి సంఘం చే విద్యార్థుల సన్మానం



విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణ మరియు ప్రాంతీయ శిష్ట కరణ సంక్షేమసంఘ గౌరవ సభ్యులు అందరికీ నమస్కారములు.

తేదీ 10 5 2026 ఆదివారం నాడు ఉదయం బొబ్బిలి తాలూకా సంఘమునకు సంబంధించి పదవ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణులైనటువంటి విద్యార్థిని/ విద్యార్థులు 9 మందికి ప్రోత్సాహకరంగా ప్రశంసా పత్రములు, సర్టిఫికెట్లు భద్రపరచు నిమిత్తం ఫైల్స్, కండువాలు మొదలగునవి సంఘ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి మరియు కార్యవర్గ సభ్యులు ఇతర సాధారణ సభ్యులు వారి ద్వారా అందించుట జరిగినది.

సదరు కార్యక్రమం విజయవంతం అగుటకు బొబ్బిలి పట్టణమునకు చెందిన దాతలు విరాళములు అందించిన వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమం జయప్రదమగుటకు బొబ్బిలి పట్టణం మరియు గ్రామీణ ప్రాంతం నకు చెందిన సభ్యులు యావన్మంది సహాయ సహకారం అందించిన వారి అందరికి కూడా పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయుచున్నాము.

అదేవిధంగా విజయనగరం నకు చెందిన శ్రీ కుప్పిలి శశిభూషణ్ రావు (Rtd హెడ్ మాస్టర్, ప్రస్తుతం యోగా టీచర్, VZM) వారు విజయనగరం HIMAMSU బుక్ షాప్ లో రూ 400 విలువ గల ఫైల్ 350/- లకు కొనుగోలు చేసి మన సంఘమునకు సహాయపడినందులకు వారికి మన సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము.

బొబ్బిలి అసోసియేషన్ ద్వారా సత్కరించబడిన విద్యార్థుల జాబితా

పక్కి శివ కృష్ణ 532/600
వెదుళ్లవలస ఓంప్రకాష్ 585
సింగుమహంతి జీవేశ్వరరావు 529
ఐండలుప్పి జితేంద్ర సాయి 566
ప్రతాపరావు దస్వంత్ అఖిల 585
గొడబా వెంకట సాయి రాజేష్ 574
వెదుళ్లవలస భువనేశ్వరి 481
బెహరా సాత్విక్ 506
మురహరిరావు గణేష్ కుమార్ 450

విద్యార్థులందరికీ మరియు నిర్వాహకులకు హృదయపూర్వక అభినందనలు.

- వంతరాం శ్రీరామమూర్తి, అధ్యక్షులు
నిడగంటి ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి
పక్కి రమేష్, కోశాధికారి
ఇతర కార్యవర్గ సభ్యులు.

3) కృషి, పట్టుదలలతోనే విద్యార్థులు రాణించి ఉన్నత స్థాయిని చేరుకోగలుగుతారని ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కార్యదర్శి బెలగాం జయప్రకాష్ నారాయణ్ అన్నారు. 24-





5-2026 ఆదివారం నాడు పెన్షనర్స్ భవనంలో పార్వతీపురం శిష్టకరణ సంక్షేమ సంఘం విద్యార్థుల కోసం నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సంవత్సరం ఇంటర్ మరియు పదవ తరగతి పరీక్షలలో మంచి ప్రతిభ కనబరిచిన పిల్లలకు శిష్టకరణ సంఘం అభినందన సభను ఏర్పాటు చేసి వారిని సత్కరించింది. స్థానిక శిష్టకరణ సంఘ అధ్యక్షులు బెహరా గుంపస్వామి అధ్యక్షత వహించారు. ఈ సంవత్సరం నుండి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురికి తమ తండ్రిగారి జ్ఞాపకార్థం పాలతేరు రామలింగస్వామి స్మారక ప్రతిభా పురస్కారము ను అందజేస్తున్నామని పాలతేరు శ్రీధర్ అన్నారు. అలాగే ఇంటర్ లో మొదటి మూడు స్థానాలలో నిలిచినవారికి స్వర్గీయ డొంకాడ శైలజ స్మారక ప్రతిభా పురస్కారము ను అందజేస్తున్నామని శిష్టకరణ సంఘం కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు అన్నారు.


ఈ సభలో అత్యుత్తమ మార్కులు సాధించిన బెలగాం సాయి అమృత, ఎం.పి. సంజశ్రీ, బానూరు లాస్య, తుంబలి నిహారిక, జాస్మిన్ పట్నాయిక్, అల్లువాడ షణ్ముఖ పట్నాయిక్, చినగుడబ ఓంకార్, నందిగాం జయశ్రీ మరియు ఉరిటి వేణుమాధవి లకు శిష్టకరణ సంఘం అభినందన సత్కారములను అందజేసింది.

ఈ కార్యక్రమంలో కరకవలస గోవిందరావు, అడ్డావుశిల ఆనందగజపతిరావు, పక్కి గోపాలకృష్ణ, జి.వి. శేషగిరి, రావువల్లి రవికిరణ్, బెహరా సంతోష్, బెహరా రమేష్ పాత్రుడు, బెలగాం చంద్రశేఖర్, వి. దుర్గాప్రసాద్, పి. రవీంద్రనాథ్ తదితరులు హాజరయ్యారు.

4) విజయనగరం జిల్లా శిష్టకరణ ఉద్యోగులు మరియు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 4.5.2026 తేదీన జరిగిన కార్యవర్గ సమావేశాలో ఈ సంవత్సరము (2025-26) 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు సన్మానించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని

# సమాజ వార్తవాహిని

## విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు







నిర్ణయం తీసుకోవడం జరిగింది.

విజయనగరం జిల్లా లో ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో 10వ తరగతిలో మరియు ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు తాలూకు వివరాలు అనగా మార్క్స్ లిస్టు, హాల్ టికెట్ మరియు కాంటాక్ట్ నెంబర్, శ్రీ ఎన్. పి. ధూళికేశ్వర రావు 9490106791 మరియు శ్రీ జి. గౌరీ ప్రసాద్ 9494778099 కు తేది 20.05.2026 నాటికి పంపించవలసిందిగా కోరడం జరిగింది. వీరిలో ఎంపిక చేసిన టాప్ టెన్ లో ఉన్న వారికి అవార్డ్స్, మరియు రివార్డ్స్ అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఎప్పుడు, ఎక్కడ జరుగునో అనేది తదుపరి ఫోన్ ద్వారా తెలియపరచడం జరుగుతుంది.

ఈ కార్యక్రమం జే.వి.ఎస్ ఫౌండేషన్, విజయనగరం వారితో కలిసి సంయుక్తముగా నిర్వహిస్తున్నాము అని తెలియజేసారు.

5) ప్రజ్వల్యాణి ఎన్జిఓ పిల్లలకు పరీక్షల విజయానికి అభినందనలు

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ శ్రీ ముతింబాక అభిషేక్ కిషోర్, విశాఖపట్నంకు చెందిన 'ప్రజ్వల్యాణి' NGO నిర్వాహకురాలు శ్రీమతి కంటిమహంతి సుచిత్ర సమక్షంలో, SSC మరియు ఇంటర్మీడియట్ పరీక్షలలో విజయం సాధించిన ఆ NGO పిల్లలను అభినందించారు.



6) విజయనగరంలో 2026 జూలై 6వ తేదీన, పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించే కార్యక్రమాన్ని 'మదర్ థెరిసా సేవా సంఘం మరియు బ్లడ్ డోనర్స్ క్లబ్' నిర్వహిస్తున్నారు. మరింత సమాచారం కోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్ గారిని 9133686224 లేదా 9441622667 నంబర్లలో సంప్రదించగలరు.



## రాజకీయ రంగం లో శిష్టకరణములు



1) ది 01/05/26 శుక్రవారం పెడన పట్టణం. నిరుపేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం. కూటమి ప్రభుత్వ పాలకులు చంద్రన్న దార్శనికతకు, పెడన నియోజక వర్గ శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్న వారి ఆదేశానుసారం, పెడన పట్టణం ఒకటవ సచివాలయం పరిధిలో అధికారులు లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి, కూటమి ప్రభుత్వ నిరుపేదల సంక్షేమం కోసం పింఛన్ నగదు లబ్ధిదారులకు శ్రీనివాస్ వీణం చేతులు మీదుగా కొంతమందికి అందించడం జరిగింది.

2) రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి గారిని గుమ్మలక్ష్మీపురం లో ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన రాష్ట్ర శిష్టకరణ సంఘం అధ్యక్షులు, శ్రీ అక్కుమహంతి రాజా, శ్రీ జయబాబు, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీ బానంగి తిరుపతిరావు, శ్రీ సాలూరు మోహనరావు.

3) మంత్రి ధర్మాన ప్రసాదరావు 69వ జన్మదినం వేడుకలను శ్రీకాకుళం పట్టణం లోని బెహరా మనోవికాస కేంద్రంలో డాక్టర్ బగ్గాం శ్రీనివాస్ పట్నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ పూర్వ గవర్నర్ పోలుమహంతి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి ధర్మాన చేసిన కృషిని కొనియాడారు. సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, సీనియర్ వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. ఆశ్రమంలోని దివ్యాంగులకు బియ్యము, నిత్యవసర సరుకులు. కాస్మెటిక్స్, మిఠాయిలు పంపిణీ చేశారు.

4) విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గంలో ఆనందపురం మండలం లో బోని, గొట్టిపల్లి గ్రామంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పొట్నూరు వెంకట కృష్ణ రావు ఆధ్వర్యంలో బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కౌలు రైతుల కన్వీనర్ జీవీ నగ రాయలు, బిజెపి కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ పర్యటించడం జరిగింది. కౌలు రైతులు,వ్యవసాయ కూలీలు, ఇటుక బట్టీలు దగ్గర పనిచేసే కూలీలకు అండగా భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చేరే విధంగా, బిజెపి రాష్ట్ర అధ్యక్షులుపి.వి.ఎన్.మాధవ్,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చిగురుపాటి కుమార్ స్వామి ఆదేశాలతో జరిగిన పర్యటనలో, మన కూటమి ప్రభుత్వంలో కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు న్యాయం జరిగే విధంగా చట్టాల్లో మార్పులు వస్తాయని మాట్లాడారు. ఈ కార్యక్రమం విశాఖ జిల్లా కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి డి.రామ కృష్ణ రాజు, డి.పి.రాజు







# సమాజ వార్తవాహిని

## రాజకీయ రంగం లో శిష్టకరణములు

మరియు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



5) విశాఖపట్నం టౌన్ కొత్త రోడ్డు దగ్గర ఉన్న జగన్నాథ స్వామి దేవాలయం పాలకమండలి సభ్యుడు గా నియమించబడిన శ్రీ మంత్రి శాలివాహన్ గారికి విశాఖ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు శ్రీ పరుశురామరాజు గారు సాలువ కప్పి పూల బొకేతో సత్కరించారు.


Yuvajana Sramika Rythu Congress Party

ANAKAPALLE DISTRICT

6) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దస్తావేజుల సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి, శ్రీ శేఖరమంత్రి శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పబ్లిసిటీ వింగ్ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు.

- కల్లేపల్లి. శంకర్రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం సహాయ కార్యదర్శి. ఎండాడ బ్రాంచ్ శిష్టకరణ సంఘం అధ్యక్షులు.



7) మహానాడులో అన్నగారితో అనుభవాలు గురించి మాట్లాడుతున్న సదాశివుని రాంబాబు, నరసన్నపేట.



8) స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి పుట్టిన రోజు సందర్భంగా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న జీ వీ ఎం సీ 71 వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ ప్రతాపరావు శ్రీనివాసరావు.

9) 28-5-2026 నాడు విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధి లో క్లస్టర్ నెంబర్ 2 లో తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమం అత్యంత ఘనం గా జరిగింది. ఈ మహానాడు లో మన శిష్ట కరణం తెలుగుదేశం పార్టీ నాయకురాలు శ్రీమతి చక్రధరమహంతి కవిత గారు చురుకుగా పాల్గొన్నారు. ఆమెతో పాటు చాలామంది శిష్టకరణ నాయకులు, బంధువులు పాల్గొన్నారు.







10) తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ పైలా శ్రీనివాసరావు తో గాజువాక శిష్టకరణ సభ్యులు.

11) మహానాడు సందర్భముగా ఎన్టీఆర్ ను అనుకరిస్తూ నర్తిస్తున్న శ్రీ బలివాడ సత్యారావు.






12) ఈనెల 27 మరియు 28 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా 1845 క్లస్టర్లలో నిర్వహించిన మహానాడు పసుపు పండుగ లో మన శిష్టకరణం ముద్దుబిడ్డ, మన జాతిరత్నం శ్రీ అక్కుమహంతి నాగేశ్వరరావు (రాజా) గారి నేతృత్వంలోని మచిలీపట్నం క్లస్టర్ నెంబర్-10 నాలుగవ స్థానం పొందింది. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీకి, రాజకీయంగా మన శిష్టకరణం జాతికి ప్రముఖ స్థానంలో నిలబెట్టేందుకు అనుక్షణం కృషి చేస్తున్న మన "రాజా" గారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.

- JVగోపీనాథ్ రావు పట్నాయక్, డబ్బీరు శ్రీకాంత్, మహేంద్ర నాథ్ పట్నాయక్, శిష్టకరణ సాధికార సమితి, అనకాపల్లి జిల్లా.

13) (ఈటీవీ స్కోలింగ్) నో వెహికల్ డే సందర్భంగా సైకిల్‌పై పార్టీ కార్యాలయానికి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర - ప్రతి పౌరుడు వాహన వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించాలి - దేశం కోసం పొదుపు అనుసరించడం ప్రతిఒక్కరి బాధ్యత - ప్రతి ఇంటికీ ఒక సోలార్ కనెక్షన్‌కు ప్రజలంతా ముందుకు రావాలి: ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర శిష్టకరణం సాధికార సమితి కన్వీనర్ అక్కుమహంతి రాజా మొదలగువారు పాల్గొన్నారు.





14) తేది 30-5-2026 శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై 31-5 -2026 ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు రెండు రోజులు పాటు కూర్మన్నపాలెం దామా కన్వెన్షన్ లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ 2026 కి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పివిఎన్ మాధవ్ హాజరయ్యారు. శ్రీమతి పురంధేశ్వరి తదితర నాయకులు హాజరయిన ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకురాలు విశాఖపట్నం కు చెందిన శిష్ట కరణం ప్రముఖులు శ్రీమతి కూరాడ పావని.




15) ఇది టీడీపీ హయాం లో నాలుగవ పోస్ట్ మన శిష్ట కరణాలకు. మన వారు మరింత మంది మంచి నామినేటెడ్ పదవులు సాధించాలని కోరుకుంటున్నాము 1) తర్లకోట PACS లో డైరెక్టర్ గా మనవారు ఉన్నారు 2) వైజాగ్ జగన్నాధ స్వామి ఆలయం బోర్డు మెంబర్ గా మనవారు ఉన్నారు 3) రాజాం టీడీపీ లో నియోజకవర్గం లో ఇంచార్జి గా మనవారు ఉన్నారు

శ్రీకాకుళం RIMS హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యునిగా, చల్లవానిపేట కు చెందిన మన శిష్ట కరణం ప్రముఖులు, టీడీపీ నాయకులు శ్రీ బలివాడ వరప్రసాద్ గారు నియమితులైనారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.

# కీర్తి కిరీటాలు

## త్రినాథ ప్రసాద్ గారి సత్కారోత్సవం

గౌరవనీయులు పెద్దలు శిష్టకరణ సంఘ ముఖ్య నాయకులు శ్రీ చంద్రమహంతి త్రినాథ ప్రసాద్ కి 1.5.2026 నాడు Dr. PVG Raju గారి జయంతి సందర్భంగా విజయనగరంలో PVG Raju గారి కల్యాణ మండపంలో గౌరవనీయులు పెద్దలు లోక సత్తా రాష్ట్ర నాయకులు విజయనగరం జిల్లా అధ్యక్షులు శ్రీ భీశెట్టి బాబ్జి వారి ఆధ్వర్యంలో త్రినాథ ప్రసాద్ సేవలు గుర్తించి సత్కారం పొందినందున వారికి శుభాకాంక్షలు.



## విశిష్ట పూర్వ విద్యార్థిగా శ్రీ ఉరిటి వి.డి ప్రసాద్

2026 ఫిబ్రవరి 27న జరిగిన గ్రాండ్ జియాలజీ పూర్వ విద్యార్థుల సమావేశంలో గరివిడికి చెందిన శ్రీ ఉరిటి వి.డి.ప్రసాద్ గారిని ఆంధ్రా యూనివర్సిటీ విశిష్ట పూర్వ విద్యార్థిగా సత్కరించారు.




## ఛత్తీస్‌గఢీ సినిమా 'మోలా లవ్ హో గయే' విడుదల

ఛత్తీస్గఢి చలనచిత్రం 'మోలా లవ్ హో గయే' 2026 మే 8వ తేదీన విడుదల కాబోతుంది. శ్రీ కొండవలస జన్ను పట్నాయక్, ఈ చిత్రంలో నటించారు. అతను ఛత్తీస్గఢ్ శిష్టకరణ సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ కొండవలస శ్రీనివాసరావు కుమారుడు.




## ఉత్తమ ఉపాధ్యాయురాలు ప్రొ. లీలాకుమారికి ఘన సన్మానం

జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ, కాకినాడ విశ్వవిద్యాలయ వార్షిక వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపికైన ప్రొ. బలివాడ లీలాకుమారిని ఘనంగా సత్కరించారు. లీలా కుమారి విశ్రాంత జిల్లా విద్యాశాఖాధికారి, విద్యావేత్త బలివాడ మల్లేశ్వరరావు కుమార్తె కావడం విశేషం. యూనివర్సిటీ ఈసీఈ విభాగానికి లీలాకుమారి అందిస్తున్న సేవలను ప్రశంసించారు.








## తిరుమలరావుకు ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభ సమన్వయక పదవి

పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావు, ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు, సమన్వయకర్తగా ఎంపికయ్యారు. శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు కళారత్న డా. కత్తిమండ ప్రతాప్ కుమార్ నిర్దేశాలతో రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీలో నిర్వహించనున్న ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు సమన్వయకర్తగా ఎంపిక చేసి, నియమించినట్లు తిరుమలరావుకు సమాచారమిస్తూ ఆహ్వానపత్రం అందింది.

ఈ మేరకు వచ్చే నెల ఆరవ, ఏడవ తేదీల్లో జరుగనున్న ఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షులు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రణాళికా అధికారి టి. పార్థసారథిలు, తిరుమలరావును కో ఆర్డినేటర్ గా ఎంపిక చేస్తూ నియామకపత్రంలో ధృవపర్చారు. అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొంది, ఇప్పటికి 166 సాహితీ సదస్సులతో ముప్పై ఎనిమిది ప్రపంచ రికార్డులను సాధించిన చరిత్ర శ్రీ శ్రీ కళా వేదిక సొంతం.

ఈ సందర్భంగా అంతర్జాతీయ అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షులు జి. ఈశ్వరీ భూషణం, జాతీయ ప్రణాళికా అధికారి టి. పార్థసారథి, డా. డబ్బీరు గోవిందరావు, భోగెల ఉమామహేశ్వరరావు, వాడాడ శ్రీనివాసరావ, ఇద్ది పాపయ్య, మణిపాత్రుని నాగేశ్వరరావు తదితరులకు తిరుమలరావు కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమలరావుకు లభించిన ఈ గౌరవం పట్ల రాజాం రచయితల వేదిక కన్వీనర్ గార రంగనాథం, కొత్తూరు రచయితల వేదిక అధ్యక్షులు కలమట శ్రీరాములు తదితరులు హర్షం వ్యక్తం చేసారు.



శ్రీశ్రీ కళావేదిక

7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు

srisrikalavedika@gmail.com

తేది : 30-04-2026

నియామక పత్రం

కుదుమ తిరుమల రావు గారు

రాజాం, శ్రీకాకుళం జిల్లా

విషయం: శ్రీశ్రీ కళావేదిక 7వ తెలుగు ప్రపంచ సాహిత్య మహాసభలు కోఆర్డినేటర్ గా నియామకం

తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేయాలనే మహత్తర సంకల్పంతో శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న 7వ తెలుగు ప్రపంచ సాహిత్య మహాసభలు ఒక సాంస్కృతిక చరిత్రను లిఖించబోయే సాహిత్య మహోత్సవంగా రూపుదిద్దుకుంటున్నది.

రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ నందు జూన్ 6శనివారం మరియు జూన్ 7ఆదివారం 2026 రెండు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించే ఈ పవిత్ర సాహిత్య యజ్ఞంలో, భాషా గౌరవం, సాహిత్య సౌరభం, కళా వైభవం అన్నీ ఒకే వేదికపై సమ్మిళితమై తెలుగుతల్లి మకుటంలో మరో బంగారురత్నంలా మెరవబోతున్నాయి. ఈ మహోన్నత లక్ష్య సాధనలో భాగంగా, ఈ రెండు రోజుల సాహిత్య సమ్మేళనాన్ని మీరు సమన్వయంతో, శాస్త్రీయ ప్రణాళికతో, స్ఫూర్తిదాయక నిర్వహణతో విజయవంతం చేయుటకు మిమ్మల్ని **7 వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు కోఆర్డినేటర్ గా** నియమించడం జరుగుచున్నది.

మీ నాయకత్వం, నిర్వహణా నైపుణ్యం, సాహిత్య పట్ల ఉన్న అంకితభావం ఈమహాసభలకు మరింత శోభను, ఘనతను తీసుకురాగలదని మేము విశ్వసిస్తున్నాము.

తెలుగు భాషా వికాసం కోసం జరుగుతున్న ఈ సాహిత్య యజ్ఞాన్ని చరిత్రలో నిలిచే విధంగా విజయవంతం చేయాలని ఆకాంక్షిస్తూ

అభినందనలతో

జి. ఈశ్వరీ భూషణం
జాతీయ అధ్యక్షులు
శ్రీ శ్రీ కళావేదిక
9381602177

డా. టి. పార్థసారథి
జాతీయ ప్రణాళిక అధికారి
శ్రీ శ్రీ కళావేదిక
98664 81047

Office:Hyderabad,Vijayawada,Ananthapuram,Tirupati,Manchiryal,Rajamahendravaram,Kakinada,Eluru,Kurnool,Tadepalligudem,Prakasham,Srikakulam,Badrachalam,Amalapuram,Vishakapatnam,Delhi,Mysore,Kuwait,Dubai.

# కీర్తి కిరీటాలు

## గోపాలకృష్ణ సేవలు ప్రశంసనీయం

విశాఖ స్టీల్ ప్లాంట్ వైద్య విభాగంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శ్రీ కూరాడ గోపాలకృష్ణ కి, అయన సతీమణి శ్రీమతి మంగవేణి కి, ఇంటక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి రాజశేఖర్, ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ శ్రీమతి కే. అనూష పట్నాయక్, శిష్టకరణ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ జయతి ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం జిల్లా శిష్టకరణ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మంత్రి నరసింహమూర్తి, కోశాధికారి శ్రీ. డి. హరనాథ్, వైయస్సార్సీపి శిష్టకరణ విభాగం అధ్యక్షులు శ్రీ మానాపురం శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శ్రీ శేఖరమంత్రి శ్రీనివాసరావు, శ్రీ లోచర్ల గోపి, శ్రీ శశి, శ్రీ పి వి నగేష్ తదితరులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీమంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ లో కీలకమైన వైద్య విభాగంలో అందర్నీ సమన్వయపరిచి గోపాలకృష్ణ విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. శ్రీమతి అనూష పట్నాయక్ శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.





## PYCON-USలో పత్ర సమర్పణలు

హైదరాబాద్ కు చెందిన మన శిష్టకరణం యువ విద్యార్థులైన చి ఆయుష్ కుమార్ జన్నుమహంతి, MS, మరియు చి అన్షుల్ కుమార్ జన్నుమహంతి, B.Tech 2వ సంవత్సరం, గీతం యూనివర్సిటీ, హైదరాబాద్ (శ్రీ జన్నుమహంతి వెంకట చంద్రబాబు గారి కుమారులు) సమర్పించిన పేపర్లు 15-5-2026 మరియు 16-5-2026న లాంగ్ బీచ్, కాలిఫోర్నియా లాస్ ఏంజెలిస్ USA లో జరిగిన PYCON-US స్పాన్సర్ చేసిన కార్యక్రమానికి అర్హత పొంది, ప్రజెంట్ చేయబడ్డాయి.

యువకుల ఉజ్వల భవిష్యత్తు కోసం హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు. .


















## తెలుగు కార్టూనిస్ట్ దినోత్సవం లో ఓంకార్ కార్టూన్ ఎంపిక



20-5-2026 నాడు హాస్యానందం పత్రిక వారి ఆధ్వర్యం లో హైదరాబాద్ రవీంద్రభారతి లో జరిగిన తెలుగు కార్టూనిస్ట్ దినోత్సవం సభలో విశాఖపట్నం కు చెందిన శిష్టకరణం ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ జగ్గుమంత్రి ఓంకార్ పుస్తకప్రేమ అనే అంశం పై గీసిన కార్టూన్ ఎంపిక అయి ప్రశంసా పత్రం మరియు నగదు పురస్కారం ముఖ్యఅతిథులు శ్రీ కేవీ రమణాచారి మరియు శ్రీ త్రయంబక్ శర్మ, ఎడిటర్, కార్టూన్ వాచ్ పత్రిక (రాయపూర్) చేతులమీదుగా అందుకున్నారు. వీరికి అభినందనలు.



## సుధాకర్ పట్నాయక్ కి పెదమేడపల్లి పూర్వ విద్యార్థుల సన్మానం

7-5-2026 నాడు దత్తిరాజేరు మండలం లోని పెదమేడపల్లి గ్రామం లో గల జిల్లా పరిషత్ హైస్కూల్ 1994-99 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక లో మన శిష్ట కరణం ప్రముఖులు శ్రీ బగ్గాం సుధాకర్ పట్నాయక్ గారిని ఘనంగా సన్మానించారు. ఘన సత్కారం అందుకున్న వీరికి అభినందనలు తెలియజేద్దాం.





## బీసీ సంక్షేమ సంఘం వార్డు ఇన్‌చార్జ్‌గా చంద్రశేఖర్ నియామకం

పార్వతీపురం కు చెందిన శిష్టకరణం ప్రముఖులు శ్రీ బెలగాం చంద్రశేఖర రావు ని పార్వతీపురం మున్సిపాలిటీ 26వ వార్డు ఇంచార్జ్‌గా జాతీయ బీసీ సంక్షేమ సంఘం (రి నం 2187/1992) వారు వారి 15-5-2026 నాటి లెటర్ ద్వారా నియమించినందుకు అభినందనలు.




జాతీయ బి.సి. సంక్షేమ సంఘం - ఆంధ్రప్రదేశ్

National Backward Classes Welfare Association

APPOINTMENT ORDER

A.P. General Secretary

President, Parvathipuram Constituency

# కీర్తి కిరీటాలు

## డిగ్రీ తెలుగు పాఠ్యపుస్తకానికి ఎంపికైన రవీంద్రనాథ్ కవిత

పార్వతీపురం కు చెందిన ప్రముఖ శిష్ట కరణం కవి, రచయిత అయిన శ్రీ పక్కి రవీంద్రనాథ్ గారి కవిత "హా హతవిధీ!" ని డిగ్రీ విద్యార్థులకు మూడో సెమిస్టర్ తెలుగు పాఠ్యాంశంగా టెక్స్ట్ బుక్ లో ముద్రించడానికి ఎంపిక చేసినట్లు డిగ్రీ తెలుగు పాఠ్యపుస్తక మండలి సంపాదకులు శ్రీ సుంకర గోపాలయ్య గారు అనుమతి కోరి తీసుకున్నారు. ఇది ఎంతో ప్రతిష్టాత్మకమైన విషయం. వీరికి అభినందనలు తెలియజేద్దాం.



వీరి కవితలు.. డిగ్రీ విద్యార్థులకు పాఠాలు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం పట్టణానికి చెందిన ఇద్దరు కవులు రాసిన కవితలు డిగ్రీ విద్యార్థులకు మూడో సెమిస్టర్‌లో తెలుగు పాఠ్యాంశంగా బోధించేందుకు డిగ్రీ తెలుగు పాఠ్య పుస్తక మండలి సంపాదకుడు సుంకర గోపాలయ్య అనుమతి కోరారు. మూడో సెమిస్టర్‌లో డిగ్రీ విద్యార్థులకు 'కవిత్వ నిర్మాణం' పాఠ్యాంశాన్ని ప్రతిపాదిస్తున్నారు. ఇందులో రవీంద్రనాథ్ రాసిన "హా! హతవిధి", స్వామినాయుడు రాసిన "పొద్దు" కవితలను విద్యార్థులకు బోధించాలని నిర్ణయించారు. ఈ మేరకు కవుల అనుమతి కోరుతూ పాఠ్యపుస్తక మండలి సంపాదకుడు సుంకర గోపాలయ్య వారిద్దరికీ లేఖరాశారు. ఇప్పటికే జిల్లాకు చెందిన గంటేడ గౌరునాయుడు, ఎం.జగదీశ్వరరావు, భీమేశ్వరరావు తదితర రచయితల రచనలు వివిధ తరగతులకు పాఠ్యాంశాలుగా ఉన్న విషయం తెలిసిందే.

రవీంద్రనాథ్ స్వామినాయుడు

## మన్యం జిల్లా SSSSO అధ్యక్షులు గా నియామకం



పార్వతీపురం కు చెందిన, శ్రీ సత్యసాయి భక్తులు అయిన శ్రీ డొంకాడ లక్ష్మణరావు ని పార్వతీపురం మన్యం జిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు గా నియమించారు. ఆ మేరకు శ్రీ సత్య సాయి సేవా ఆర్గనైజేషన్ (SSSSO), ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రఘుపాత్రుని లక్ష్మణరావు 20-5-2026 నాటి లెటర్ ద్వారా తెలియజేశారు. వీరికి అభినందనలు.



Sri Sathya Sai Seva Organisations

Andhra Pradesh

May 20, 2026

Ref No. : 3/26/0553/S

**Dear Brother Lakshamanarao Donkada ,**

By the Grace of Bhagavan Sri Sathya Sai Baba, you have been selected to serve the sacred role of the **District President** of **Parvathipuram Manyam** effective from **May 20, 2026** to **May 19, 2028** with the approval of **All India President.**

Swami's Will coupled with your dedication will ensure that you would be an exemplar of His message and inspire the members of the organisation in **Parvathipuram Manyam** on the spiritual path.

In this holy task, the Divine Charter and the pledge taken by you in the Divine Omnipresence are the solemn basis while the prevalent rules and regulations of the Organisation are the governing guideposts. These are to be always abided by and implemented in the spirit of love as the underlying principle. Additionally, the Essence Book and enclosures hereto shall serve as a great companion in discharge of your duties and responsibilities as the **District President** of **Parvathipuram Manyam.**

As an administrative requirement you shall report to the **State President** who is always available for any guidance and facilitation that may be required.


It is my earnest prayer to Bhagavan to shower His Grace and bestow the realisation that He is always with you in every breath.

Jai Sai Ram!

Yours in His Service,

**Lakshmanarao Raghupatruni**
State President

## 'విస్పర్స్ ఆఫ్ వండర్ కిడ్స్' అమెజాన్‌లో అందుబాటు




పిల్లల కథల సంకలనం అయిన నా పుస్తకం 'విస్పర్స్ ఆఫ్ వండర్ కిడ్స్' అమెజాన్‌లో అందుబాటులో ఉందని మీ అందరికీ తెలియజేయడానికి నేను చాలా సంతోషిస్తున్నాను.

లింక్: https://amzn.in/d/003KyUu5

దయచేసి చదవండి, మరియు మీ సమీక్షను పంచుకోవడం మర్చిపోకండి. మీ సూచనలు మరింత మెరుగైన పని చేయడానికి నాకు సహాయపడతాయి.

మీరు ఈ లింక్‌ను మీ స్నేహితుల తో పంచుకుని, వారిని కూడా చదవమని ప్రోత్సహిస్తే నేను చాలా సంతోషిస్తాను.

మీ సమీక్షల కోసం ఎదురుచూస్తున్నాను.

- ఉదయశ్రీ పక్కి, కాకినాడ

చిన్నారుల మనసులను మంత్రముగ్ధులను చేసే కథలతో అద్భుతాల ప్రపంచంలోకి ప్రవేశించండి. ప్రతి కథ సాహసాలను, జీవితానికి అవసరమైన సున్నితమైన పాఠాలను అందిస్తుంది.

పెరుగుతున్న పిల్లలకు ఇది ఒక నిత్య మాయాజాలం. సాధారణ రోజులను అసాధారణంగా మార్చేందుకు ఈ హాయినిచ్చే కథలు ఎంతో శ్రద్ధగా రూపొందించబడ్డాయి. సరదా మలుపులు, సంతోషకరమైన ముగింపులతో నిజాయితీ, పంచుకోవడం, అత్యంత విలువైన సంబంధాలను నేర్పించడమే ఈ కథల లక్ష్యం.

ఈ పుస్తకం చదివే ప్రతి ఒక్కరి ముఖంలో తప్పకుండా చిరునవ్వులు పూయిస్తుంది.

మాట్లాడే జంతువులు, తెలివైన పిల్లలు, ధైర్యవంతులైన వీరులు, అందమైన తేనెటీగల వరకు, ఈ కథలు వినోదం, ఊహాశక్తి, సున్నితమైన జీవిత పాఠాలతో నిండి ఉన్నాయి. ఈ కథలు పిల్లలను పెద్ద కలలు కనడానికి, తెలివిగా ఆలోచించడానికి, ఆనందంగా ఎదగడానికి ప్రేరేపిస్తాయి. నిద్రవేళలో చదవడానికి, తరగతి గదిలో సరదాగా గడపడానికి లేదా కుటుంబంతో గడిపే సమయానికి ఇది ఒక సరైన తోడు.

## గౌరవ డాక్టరేట్ ప్రదానం

విశాఖపట్నంలో నివసిస్తున్న శ్రీ రమేష్ పట్నాయక్ కొండవలస గారికి, భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో నమోదు చేయబడిన ప్రపంచ సాంస్కృతిక మరియు పర్యావరణ పరిరక్షణ కమిషన్ (World Culture and Environment Protection Commission of Fire & Safety) ద్వారా అగ్ని మరియు భద్రత (Fire & Safety) రంగంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయబడింది.

పెట్రోకెమికల్స్, ఎరువులు, రసాయనాలు మరియు పోర్ట్ లాజిస్టిక్స్ రంగాలలో తయారీ, అగ్ని మరియు భద్రత విభాగాలలో ఆయన 40 సంవత్సరాల పాటు చేసిన అంకితమైన సేవకు, అలాగే సమాజానికి ఆయన అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఈ ప్రతిష్టాత్మక పురస్కారం లభించింది. భద్రతా సంస్కృతిని మరియు వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించడంలో తమ మద్దతు కీలక పాత్ర పోషించిన తన సహోద్యోగులకు, మార్గదర్శకులకు మరియు వృత్తి నిపుణుల వర్గానికి శ్రీ పట్నాయక్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాణాలను కాపాడటానికి మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్న వృత్తి నిపుణులందరికీ ఈ గుర్తింపు ఒక స్ఫూర్తిదాయక దీపస్తంభంగా నిలుస్తుంది.

## సంపాదకీయం

# మనఃశక్తి....

సమస్త శిష్టకరణ బంధుగణానికి " లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ నెలలో మన విద్యార్థులు విజయ సోపానాలు అందుకున్నారు. ఇది ప్రతి సంవత్సరం పెరుగుతూ ఉంది. ఇది ఒక శుభప్రమాణం. వారిని ప్రోత్సహించడానికి తరువాతి జూనియర్స్ లో మరింత ఉత్తేజపర్చుడానికి ప్రతిభ పురస్కారాలు దోహదపడతాయి. ఈ పురస్కారాలు లోకల్ శిష్టకరణ సంఘాలు ఆధ్వర్యం లో జరిగితే అది మరింత గుర్తింపు గా మన విద్యార్థులు అనుభూతి చెందుతారు. బొబ్బిలి, పార్వతీ పురం, విజయనగరం సంఘాలు ఆ దిశ గా తోడ్పాటు అందచేస్తున్నాయి.

అలాగే అన్ని స్థానిక శిష్టకరణ సంఘాలు ఈ కార్యక్రమం చేబడితే మన విద్యార్థులు కు ప్రోత్సాహం, మన కులం పట్ల గౌరవం, గర్వపడేట్లు చేస్తాయి అని లేఖ ఆశిస్తుంది.

ఇకపోతే గత పదిహేను రోజులు మేము చార్ ధాం యాత్ర లో హిమాలయాల ఒడి లో గడపటం జీవితం లో ఎన్నో నేర్చుకునేట్లు చేసింది.

కనిపించని ఏదో ఒక దివ్యశక్తి ఈ ప్రపంచాన్ని శాసిస్తోంది. ఆ శక్తినే దైవశక్తి అంటాం. అలాగే కనిపించని ఏదో శక్తి ఈ మనిషి జీవితాన్ని నడిపిస్తోంది. దాన్నే మనసు అంటాం. మనసు ఎక్కడుందో, ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. మన శరీరంలో రక్తం ప్రవహించినంత కాలం ఆ మనసు ఆజ్ఞలు జారీ చేస్తూనే ఉంటుంది. మనం ఊపిరి తీస్తున్నంత కాలం, ఆ మనసు మనల్ని ఆడిస్తూనే ఉంటుంది.

మనసు సముద్రం లాంటిది. సముద్రం అనంతమైనది. అపారమైనది. లోతైనది. అమృతం, హాలాహలం అక్కణ్నుంచే పుట్టాయంటాయి పురాణాలు. సముద్రంలోంచి ఉప్పెనలొస్తాయి. సముద్రం అందమైనది. కల్లోలమైనది. చెలియలికట్ట దాటనంతవరకు సముద్రంతో ఏ ప్రమాదం ఉండదు. మనసూ అంతే! మనసు ప్రపంచాన్ని ఉద్ధరించగలదు. ప్రపంచాన్ని భస్మం చెయ్యగలదు. మనిషిలో సత్వగుణం అమృతం. సత్వగుణం పెంచుకుంటే మనిషి వల్ల సమాజానికెంతో మేలు జరుగుతుంది. తమోగుణం పెరిగితే జరిగేవన్నీ చెడ్డ పనులే! నదులన్నీ సముద్రంలో కలుస్తాయి. ప్రపంచంలో విషయాలన్నీ మనసును చేరతాయి.

ధర్మరాజు జూదమాడాడు. ఆస్తిపాస్తులను, భార్యను పణంగా పెట్టాడు. పరాజితుడయ్యాడు. అతడిలో తప్పున్నా లోకం అతణ్ని పన్నెత్తు మాటనలేదు. కారణం ఆయన మనసు వెన్న లాంటిది. దానధర్మాలు చేస్తాడు. దైవభక్తి కలవాడు. దుర్యోధనుడు అసూయాపరుడు కావడం, ధర్మవ్యతిరిక్తమైన పనులు చెయ్యడంతో అతడు లోక నిందితుడయ్యాడు. కారణం అతడి మనసు. సకల శాస్త్ర పారంగతుడు, పరాక్రమశాలి, సకల సంపన్నుడు రావణుడు. మనసు చెడ్డతనం వల్ల లోకనిందకు గురయ్యాడు. రాక్షస కులంలో పుట్టినా విభీషణుడు మనసును ధార్మిక చింతన వైపు మళ్ళించడంతో లోకం అతణ్ని మెచ్చుకుంది. అందుకే మనసును అదుపులో ఉంచుకోకపోతే జీవితం కష్టాల కడలి తరంగాల సంక్షుభితం అవుతుంది. మనసును అదుపులో ఉంచుకుంటే ఆనందాల నందనవన సంశోభితమే అవుతుంది!

"సమస్త శిష్టకరణ జన సుఖినోభవంతు:"

*- జె. వి. చంద్రబాబు*

## ముఖాముఖీ

# గణితం నుండి సాహిత్యం

***తెలుగు రచనలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, పురస్కారాలు మరియు సన్మానాలు అందుకున్న ఒక గణిత ఉపాధ్యాయుని పరిచయం చేయడానికి లేఖ సంతోషిస్తోంది. ఆయన తెలుగులో వార్తాపత్రికలకు, పత్రికలకు తన అభిప్రాయాలను, సమీక్షలను రాయడం ద్వారా తన ప్రయాణాన్ని ప్రారంభించి, సాహిత్య రంగంలో ఒక ప్రతిష్ఠాత్మక స్థానానికి ఎదిగారు. ఆయనకు 2024వ సంవత్సరంలో లేఖ సాహిత్య పురస్కారం ప్రదానం చేయబడింది. మీరు శ్రీకాకుళానికి చెందిన రఘుపాత్రుని వెంకట రమణ మూర్తితో సరిగ్గా కనెక్ట్ అయ్యారు. అతను మనతో పంచుకోవాలనుకుంటున్న విషయాలను అన్వేషిద్దాం.***

***మీ కెరీర్ గురించి మాకు చెప్పండి***

నేను ఆంధ్ర విశ్వవిద్యాలయం మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించాను. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గణిత ఉపాధ్యాయుడిగా నా వృత్తిని చేపట్టాను. నేను 9 మండలాల్లోని 18 పాఠశాలల్లో పనిచేశాను. నేను ఏప్రిల్, 2025లో ప్రభుత్వ సేవ నుండి పదవీ విరమణ పొందాను.

***తెలుగు సాహిత్యంపై మీ అభిరుచిని పెంపొందించుకోవడానికి మిమ్మల్ని ఏది ప్రేరేపించింది?***

నేను 1990లో ఉపాధ్యాయుడిగా ఉన్నప్పుడు, పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు రాయడంతో నా రచనా జీవితాన్ని ప్రారంభించాను. కాలక్రమేణా, నేను వివిధ పత్రికలలో ఫోటో వ్యాఖ్యానాలు, చిన్న కథలు, ప్రాంతీయ సమస్యలు వంటి అనేక అంశాలపై రాశాను, ప్రశ్నోత్తరాల కార్యక్రమాలలో పాల్గొని, ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్నాను.

1995లో నాకు తెరవే (తెలుగు రచయితుల వేదిక)తో పరిచయం ఏర్పడింది. నేను టెరావేలో సభ్యుడిగా ఉండేవాడిని. సాహిత్య కార్యకలాపాలకు నేను చేసిన కృషి, అందులో కొన్ని బాధ్యతలు స్వీకరించడం వల్ల, సుమారు 10 సంవత్సరాల క్రితం నేను దాని ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాను. అందరి సహకారంతో, తెరవే లో నేను ఈ క్రింది కార్యకలాపాలను చేపట్టాను: (1) 2016 నుండి ప్రతి నెల మొదటి ఆదివారం సాయంత్రం సాహిత్య కవి సమ్మేళనాలు నిర్వహించబడుతోంది (2) ఒక సాంస్కృతిక విభాగాన్ని ఏర్పాటు చేసి, ఏకాంక నాటకాలు, డ్రామాలు, టెలి -ఫిల్మ్‌లు మరియు ఇతర ప్రదర్శనల ద్వారా పౌరాణిక, సామాజిక మరియు జానపద కళలను ప్రోత్సహిస్తూ, తద్వారా సామాజిక చైతన్యాన్ని కల్పిస్తున్నారు. (3) ప్రముఖ తెలుగు సాహిత్యవేత్తల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా, ఆ మహనీయులు వర్ధమాన కవులకు అందించిన సాహిత్య సేవలను ప్రజలకు తెలియజేస్తున్నాము. (4) ప్రతి సంవత్సరం ఉగాది రోజున, మేము జిల్లా స్థాయి కవుల సమావేశాన్ని నిర్వహించి, పాల్గొన్న కవులను సన్మానిస్తాము. (5) టెరావే ద్వారా ప్రచురించబడిన, వివిధ రచయితలు వ్రాసిన పుస్తకాలు: నాగావళి తరంగాలు, కవితావసంతం, సాహిత్య రేకిసు, హంసవాహిని, మరియు సాహిత్య సౌందనాలు రఘుపాత్రుడు.

***మన సామాజిక సంఘాలతో మీకున్న అనుబంధం గురించి మాకు తెలియజేయండి.***

నేను శ్రీకాకుళం పట్టణ శిష్టకరణం సంఘంలో సభ్యుడిని.



సంఘం పెద్దలు అప్పగించిన పనులను నేను నిర్వహిస్తాను. గత డిసెంబర్‌లో జరిగిన శ్రీకాకుళం శిష్టకరణం పిక్నిక్‌లో వివాహ వేడుక కార్యక్రమానికి నేను బాధ్యత వహించాను. కుల సంక్షేమం కోసం నేను నా వంతు కృషి చేస్తున్నాను.

***మాతో పంచుకోవడానికి ఏదైనా మరపురాని సంఘటన ఉందా?***

కార్యకలాపాల లో చురుకుగా పాల్గొన్న నన్ను గుర్తించి, ప్రసంశించిన శిష్టకరణ కుల ప్రముఖులు శ్రీ A V జగన్నాథరావు పట్నాయక్,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు శ్రీ బలివాడ మల్లేశ్వరరావు,పట్టణ కార్యదర్శి శ్రీ RVN శర్మ తదితర పెద్దలు చేసిన అభినందన పూర్వక సత్కారం మరువలేని మధురానుభూతినిచ్చింది. అవధాని శ్రీమతి. అపర్ణ గారు అరసవల్లి ఆలయ ప్రాంగణంలో జరిగిన ద్విశతావధానంలో పాల్గొని నన్ను అభినందించారు.

| | |
|---|---|
| తండ్రి | : దివంగత తవిటన్న పట్నాయక్ |
| తల్లి | : దివంగత సరోజినమ్మ |
| భార్య | : రోజారమణి |
| కూతురు | : శ్రావణి |
| అల్లుడు | : బెహరా నారాయణరావు |
| కొడుకు | : వెంకటేష్ |
| కోడలు | : శిరీష |
| స్వస్థలం | : పిన్నింటిపేట, పోలాకి (ఎం), శ్రీకాకుళం జిల్లా. |
| స్థిరపడిన ప్రదేశం | : శ్రీకాకుళం పట్టణం. |

***మన సంఘానికి మీ సందేశాన్ని తెలియజేయండి.***

కులాన్ని ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా బలోపేతం చేయడం ప్రతి వ్యక్తి బాధ్యత. విద్య, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం, కుల ఐక్యతను పెంపొందించడం వంటి అంశాలను యువత బాధ్యతగా స్వీకరించి అమలు చేయాల్సిన అవసరం ఉంది. కుల పెద్దలు, ప్రతినిధులు తమ అనుభవాలతో కుల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసే దిశగా యువతకు మార్గనిర్దేశం చేయాలి.

***శ్రీ ఆర్.వి.ఆర్. మూర్తి గారికి పత్రికలు, పుస్తకాలు చదవడం, రాయడం, పాటలు పాడడం, మంచి సంగీతం వినడం, అనాథాశ్రమాలకు మరియు ఇతర సేవా సంస్థలకు విరాళాలు ఇవ్వడం, సమాజానికి మేలు చేసే పనులు చేయడం అలవాటు. తెలుగు భాషను పరిరక్షించడమే ఆయనకున్న సాహిత్య సేవ పట్ల అభిలాష. 'లేఖ'పై ఆయన అభిప్రాయం అడగ్గా, "లేఖలో చేర్చని అంశం ఏమిటో చెప్పండి" అని ఆయన చమత్కరించారు. ఆయన భవిష్యత్ ప్రయత్నాలన్నింటిలోనూ విజయం సాధించాలని మేము ఆకాంక్షిస్తున్నాము.***

*-- ఇంటర్వ్యూ చేసినవారు: జె.వి. చంద్రబాబు*

*-- సంకలనం: మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## తేటగీతి పద్యం

కలము పట్టిన జగతిని గెలువవచ్చు

ధర్మ రక్షణ చేయుచు ధన్యమగుచు

సత్య వాక్య పాలనతోడ సాగుచుండ్రు

శిష్టకరణాల వంశాన శ్రేష్ఠులెల్ల!

తాత్పర్యం: శిష్టకరణాల వంశంలో జన్మించిన శ్రేష్ఠులైన వారంతా చేత కలము పట్టి (విద్యతో) ఈ లోకాన్ని జయించగలరు. వారు ధర్మాన్ని రక్షిస్తూ ధన్యులవుతారు మరియు ఎల్లప్పుడూ సత్యవాక్య పాలనతో తమ జీవితాన్ని ముందుకు సాగిస్తారు.

- సేకరణ: శ్రీధర్ డబ్బీరు

## శిష్టకరణం జర్నలిస్టుల వాట్సాప్ గ్రూప్




శిష్టకరణం జర్నలిస్టులు సంపాదకులు పత్రికాధిపతులు అనే పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్ ను ప్రారంభించడం జరిగింది. ఈ గ్రూప్ లో మన శిష్ట కరణాలకు చెందిన జర్నలిస్టులు, సంపాదకులు, పత్రికాధిపతులు, బ్యూరో చీఫ్ లు, విలేఖరులు, చీఫ్ ఎడిటర్ లు, పత్రికా రంగం తో సంబంధం ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి చేరవచ్చును. ఈ గ్రూప్ లో మన శిష్ట కరణాలు మాత్రమే వుంటారు. వారి వృత్తి లో అభివృద్ధికి పనికి వచ్చే మెసేజ్ లు పెట్టుకుని పరస్పరం సహాయం చేసుకుని ఒక శిష్ట కరణ పెన్ పవర్ శక్తి గా ఎదుగుతూ సమాజానికి సేవ చేసే అవకాశం దక్కించుకోవాలి. మన శిష్ట కరణాల ఉనికిని చాటాలి.

*- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం.*

https://chat.whatsapp.com/H1MWACOhxb7HgI8PXqteni?mode=ac_t

## "శిష్ట కరణాలు"

శిష్టకరణాలు ప్రభాతంలో ప్రసరించు
ప్రభాకరుని నులివెచ్చని కిరణాలు!

ఆచార్య, భూలేఖ, చట్టపరమైన
వృత్తులను చేపట్టే సప్త వర్ణాలు!

సామ్రాజ్యాధిపత్య సార్వభౌములకైనా
చేదోడునిచ్చి నిలువ శక్తినిచ్చే చరణాలు!

సాహిత్య సంగీత నాటక కళారంగాలు
సగర్వంగా స్వాగతించే నవ్య తోరణాలు!

అధ్యాత్మిక, పౌరాణిక కృతుల శృతులలో
చిరస్మరణీయమైన మధుర స్మరణాలు!

జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో
భారత సనాతన ధర్మ రక్షణాభరణాలు!

ఎంత వెదికినా కనరారు మరొకరు,
లేరు వీరికి సాటి మరి ఎవరూ,
చిత్రగుప్తుని వంశాంకురాలు వీరు,
వీరికి వేరొకరు సరిపోరు, ఇక రారు!

*- డబ్బీరు ప్రభాకర్, రాయపూర్*

## మా ఊరి కరణాల తోట



అది అందాల మామిడి తోట.
తోట పక్కనుండి ఒక గెడ్డ
నీరు పారుతూ ఉంటుంది ఎప్పుడు.
వాటి పేర్లు "కరణాల తోట" "కరణాల గెడ్డ".

పెద్ద పండగ వచ్చినా
ఆడపిల్లల అట్ల తద్ది వచ్చినా
ఆ తోటే మాకు ఆటల వీరి తోట.

తోటలోకి ఉంటుంది
అందాల పూబాట.
చెట్ల కొమ్మలకు కడతారు తాళ్లతో ఉయ్యాల.
ఆ ఉయ్యాల ఊగడం అంటే మాకెంతో ఇష్టం.

ఉగాది వస్తే అందరికీ కరణాలు తోటవే మామిడి కాయలు, కొమ్మలు.
ఆ తోటలోనే ఉంది ఒక పెద్ద వేప చెట్టు. అక్కడిదే అందరికీ వేప పూత.
చిన్నపిల్లలకు ఏ అనారోగ్యం వచ్చిన వేప చిగుళ్ళు, వేప మూడికలే మా పిల్లలకు మందు.

ఆ తోటలోనే కార్తీక మాసపు విందు.
ఎవరికి పెళ్లి అయినా తోటే విశ్రాంతిభవనం, విడిదిళ్ళు.

అందరూ వాడుకుని చివరకు అందరి హక్కై హరించకు పోయింది.
పాపం కరణాల తోట మాత్రం ఇప్పుడు అక్కడ లేదు.
నీరు లేని కరుణాల గడ్డ మిగిలింది.

మా ఊరు పిప్పళభద్ర
జియ్యమ్మవలస మండలం
మన్యం జిల్లా.

*- కుప్పిలి రాజేశ్వరి*
*విశాఖపట్నం*

# బహిరంగ వేదిక

## పాడవోయి శిష్టకరణమా

పాడవోయి భారతీయుడా.. వరుస

పాడవోయి శిష్టకరణమా
చాటి చెప్పవోయి జాతి ఖ్యాతిని....."పాడవోయి "
మనమేలే ప్రగతి శిఖరం
నడవాలి నవతరం..."మనమేలే"
చేరాలి ప్రగతి పథం
అందుకునులే విజయం..పాడవోయి"
ఓ...ఓ..ఓ..
రారండీ అందరు కదలి ఒకటై గూడి
వెలిగిద్దాము ఆశల దీపం..."రారండీ"
బాధ్యతగా ప్రతికరణం కృషి చేయాలోయి
లేకుంటే మన కలలు కల్లలేనోయి
ఆగవోయి శిష్టకరణమా
వదలిపోకు శిష్టకరణసంఘము..
ఆగవోయి శిష్టకరణమా...

అవకాశం పొందకనే విద్యావంతులు..
ఎదురుచూస్తున్నారు ఉద్యోగం వైపు...
అవకాశం,ప్రేరణలు లభియిస్తే చాలు
చూపుతారు తమలోని నైపుణ్యాలు

చేయి చేయి కలిపి చూడుమా
సాధించలేనిదేది లేదులే..
చేయి చేయి కలిపి చూడుమా...

లేవులెమనలో స్వార్ధపరత్వాలు
బంధాలు అనుబంధాలు
విడిపోదేనాడు
ప్రతి కరణం మరియొకని
ఆదుకునే వాడే
అభిమానం,అనురాగం
కోరుకునే వాడే
వీడరాదు ఐకమత్యము
అది పెంచుకొనుట ప్రేమదాయకం
వీడరాదు ఐకమత్యము

మాటమాట కలుపుకుని
మనమొకటై
కరణజనుల ప్రగతికి తోడ్పడదాము
తోడ్పడుదాము.."మాట"

ఒకే మాటగా ఒకటిగ నిలిచిన నాడే
ఎగురునులే మన జాతి పతాకం
పొంగునులే హృది ఆనందం
ఎగురునులే మన జాతి పతాకం
పొంగునులే హృది ఆనందం..."పాడవోయి"

*- జె.విజయకుమారి*
*విశాఖపట్నం*

## మర్చిపోలేని సర్ప్రైజ్: మా నాన్నగారి 76వ జన్మదిన వేడుక
### - అనురాధ పట్నాయక్

కాలం వేగంగా పరిగెడుతున్న ఈ ప్రపంచంలో, మన గతాన్ని మరియు మనకు ప్రియమైన వారిని మళ్లీ కలిపే క్షణాలు అమూల్యమైనవిగా మారుతాయి. ఈ సంవత్సరం, మా ప్రియమైన నాన్నగారు శ్రీ పట్నాయకుని వేణుగోపాల స్వామి గారు 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా, నేను అలాంటి మరచిపోలేని ఒక ప్రత్యేక క్షణాన్ని సృష్టించే అదృష్టం పొందాను.

75 సంవత్సరాల అద్భుతమైన జీవన ప్రయాణాన్ని పూర్తి చేసి, ప్లాటినం జూబిలీగా పిలవబడే ఈ మైలురాయిని చేరుకున్న సందర్భంగా, ఈ పుట్టినరోజును సాధారణంగా కాకుండా, ఎంతో ప్రత్యేకంగా జరుపుకోవాలని అనిపించింది. ఆయన జీవిత ప్రయాణంలో ముఖ్య భాగమైన వ్యక్తులతో మళ్లీ కలిసే అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను.

మా నాన్నగారు తన ఉద్యోగ జీవితంలో ఒక ముఖ్య భాగాన్ని అస్సాంలోని హిందుస్థాన్ పేపర్ కార్పొరేషన్ లిమిటెడ్ (HPCL), నాగావ్ పేపర్ మిల్‌లో గడిపారు. ఆ సంవత్సరాలు కేవలం పని మాత్రమే కాదు; అవి స్నేహాలు, అనుభవాలు, మరియు జీవితాంతం నిలిచే బంధాల కాలం. రిటైర్మెంట్ తర్వాత, ఆయన సహచరులు దేశంలోని వివిధ ప్రాంతాలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్లకు వెళ్లిపోయారు. వయస్సు పెరగడంతో, ప్రత్యక్షంగా కలవడం చాలా మందికి కష్టమైంది.

ఆ స్నేహబంధాలను మళ్లీ కలపాలని నిశ్చయించుకుని, పుట్టినరోజుకు దాదాపు 15 రోజుల ముందే నా ప్రయత్నాన్ని ప్రారంభించాను. మొదటగా వప్పంగి అమ్మణి ఆంటీతో మాట్లాడాను. ఆమె మోహన్ రావు అంకుల్, జనార్దన్ అంకుల్‌ల సంప్రదింపుల వివరాలు ఇచ్చి నాకు సహాయం చేశారు. అక్కడి నుంచి ఒక్కొక్కరి ద్వారా మరికొందరి వివరాలు సేకరించాను.

తర్వాత నేను వ్యక్తిగతంగా మా నాన్నగారి స్నేహితులందరినీ సంప్రదించాను - బి. వరహాలబాబు, ఏ. జి. కె. మూర్తి, బి. ఎన్. రావు (తనుకు), ఈశ్వర రాజు, ఇబ్రాహీం అంకుల్ (విజయవాడ), కె. వి. రావు అంకుల్, దొరై నాయుడు, నాగి రెడ్డి అంకుల్, జనార్దన్ అంకుల్, కె. పి. రావు, కృష్ణవతారం, సత్యనారాయణ మూర్తి (కాకినాడ), మోహన్ రావు ఆర్, సత్యనారాయణ, మరియు అప్పారావు అంకుల్. ప్రతి కాల్‌లో ప్రేమ, స్నేహం, మరియు గుర్తులు నిండిపోయి ఉండేవి. వారు మా నాన్నగారిని ఎంతో సంతోషంగా గుర్తుచేసుకుని, ఈ వేడుకలో భాగమవ్వాలని ఆనందం వ్యక్తం చేశారు.

పుట్టినరోజు ముందు రోజు, నేను ఒక గ్రూప్ కాల్ ఏర్పాటు చేశాను. ఎన్నో సంవత్సరాల తర్వాత ఆయన స్నేహితులు ఒకేచోట కలుసుకున్నారు. ఆ క్షణం ఎంతో భావోద్వేగంగా మారింది. అందరూ ఆనందంగా "స్వామి గారు, ఒక పాట పాడండి" అని కోరారు. కళ్లలో నీళ్లు మెదిలిస్తూ, మా నాన్నగారు రెండు లైన్లు పాడారు. ఆ చిన్న క్షణంలోనే ఎన్నో సంవత్సరాల స్నేహం, ప్రేమ, మరియు అనుబంధం ప్రతిఫలించింది. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి కళ్లలో ఆనందభాష్పాలు కనిపించాయి.



వారిలో చాలా మంది ఆరోగ్య కారణాలు మరియు వయస్సు కారణంగా ప్రత్యక్షంగా రాలేకపోయినా, వారి ఆశీస్సులు, శుభాకాంక్షలు, మరియు జ్ఞాపకాలు ఈ వేడుకలో ఎంతో ప్రత్యేకంగా నిలిచాయి. ఈ కలయిక తమకు సాధ్యమైంది అనేది స్వామి గారి కూతురు చేసిన ప్రయత్నాల వల్లనే అని వారు హృదయపూర్వకంగా తెలిపారు.

పుట్టినరోజు రోజు, వారి సందేశాలు మరియు జ్ఞాపకాలను ఒక అందమైన నివాళిగా తయారు చేశాను. మా నాన్నగారు తన స్నేహితుల పేర్లు వింటూ, వారి మాటలు వింటూ ఎంతో ఆనందంతో కళ్లలో నీళ్లు పెట్టుకున్నారు. అది నిజంగా కాలాన్ని దాటి, అనుబంధాలను మళ్లీ కలిపిన ఒక అద్భుత క్షణం.

ఈ వేడుక కేవలం పుట్టినరోజు కాదు—ఇది ఒక జీవితానికి నివాళి, దశాబ్దాల స్నేహాలకు గౌరవం, మరియు మనల్ని నిర్వచించే భావోద్వేగ బంధాలకు ప్రతీక. మా నాన్నగారి ముఖంలో కనిపించిన ఆనందం నాకు అత్యంత విలువైన బహుమతి.

ఈ రోజు మా జీవితాల్లో ఎప్పటికీ నిలిచిపోయే ఒక అమూల్యమైన జ్ఞాపకం: మనకు నిజంగా విలువైనవి భౌతిక బహుమతులు కాదు, మనం సృష్టించే ప్రేమ, కృషి, మరియు జ్ఞాపకాలేనని గుర్తుచేసే ఒక అందమైన స్మరణ.

# ఆలంబన క్షేత్రం

## వివిధ ప్రదేశాల్లో శిష్టకరణంల చే మజ్జిగ పంపిణీ

ఎండలు మండిపోతున్నాయి..ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి..ఉదయం 11 నుండి సాయంత్రం 4 వరకు ఎండలో బయట తిరగొద్దని ప్రభుత్వం వారు, డాక్టర్ లు హెచ్చరికలు ఇస్తున్నారు. అయినా సరే, సేవా తత్పరులైన కొంతమంది శిష్టకరణం వ్యక్తులు, కుటుంబాలు చల్లని మజ్జిగ, చల్లటి మంచినీరు దాహార్తులకు ఉచితం గా వితరణ చేస్తూ తమ దాతృత్వాన్ని, సేవా గుణాన్ని నిరూపించుకుంటున్నారు. ఇలాంటి మంచి గుణం గల మనవారికి మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.



1) (07/05/2026) న, విజయనగరం పట్టణంలో జగదాంబానగర్, అయ్యన్నపేట జంక్షన్, కలెక్టర్ ఆఫీస్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, మయూర జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్డు, సీఎంఆర్ జంక్షన్, బాలాజీ మార్కెట్ ఏరియాలలో మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ ఆధ్వర్యంలో, సంస్థ సభ్యులు, కామాక్షి నగర్ వాస్తవ్యులు ఎం.పీ పద్మలత సహకారంతో, పట్టణంలో వేసవి తాపం ఎక్కువగా ఉండడంతో, ఎండలతో సతమతం అవుతున్న పాదచారులకు, రిక్షా పుల్లర్లకు, హమాలీలకు మరియు భవన నిర్మాణ కార్మికులకు, వృద్ధులకు 100 ఉచిత మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం మదర్ తెరిసా సేవా సంఘం సంస్థ అధ్యక్షులు & ఫౌండర్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో జరిగింది.




2) శాంతిపురం రామలింగేశ్వర టెంపుల్ సమీపంలో స్వచ్ఛంద సంస్థ ఎన్ రిచ్ ఆధ్వర్యంలో కొనసాగే ఈ మజ్జిగ కేంద్రాన్ని స్టీల్ ప్లాంట్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (రిటైర్డ్) మాల్యాద్రి, సోషల్ మీడియా చైర్మెన్ సన్ మూర్తి ప్రారంభించినట్లు నిర్వాహకులు తిలక్ పట్నాయక్ తెలిపారు. నెలరోజులపాటుఈ కేంద్రాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. పోర్టుస్టేడియం వాకర్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి 1:00 వరకు ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.



3) సర్వమంగళీని అమ్మవారు ఆశీస్సులతో రాజమండ్రి ప్రజలకు చల్ల పంపిణీతో దాహార్తిని తీరుస్తున్నటువంటివారు రఘు పాత్రుని బాబ్జి రావు పట్నాయక్ మరియు శేఖర మహంతి శ్రీనివాసరావు.



4) 1-5-2026 మొదలుకొని ప్రతిరోజూ శిష్టకరణం ప్రముఖులు శ్రీ పట్నాయకుని ఉదయ భాస్కర్ మరియు వారి కుటుంబ సభ్యులు మజ్జిగ వితరణ చేస్తున్నారు.

5) విశాఖపట్నం లో ఏప్రిల్ నెలలో శిష్ట కరణం సేవాతత్పరులు శ్రీ బాసూరి శ్రీనివాసరావు మరియు శ్రీ బలివాడ హరిబాబు గారు దాహార్తులకు మజ్జిగ వితరణ చేశారు.

## విజయనగరంలో ఉచిత వైద్య శిబిరం



30/05/2026)న విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్లో, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు- త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది అయ్యన్నపేట జంక్షన్ పరిసర ప్రజలు వచ్చి, షుగర్, బీపీ, ఈసీజీ టెస్టు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, మాజీ పార్లమెంట్ సభ్యులు & మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్.డి.వి.జి.శంకర్ రావు మరొక అతిథి వాకర్ ఇంటర్నేషనల్ గవర్నర్ ఆరికతోట తిరుపతిరావు మాట్లాడుతూ, మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే ప్రతి 4 నెలలకు ఒకసారి రక్తదానం చేయాలి, ప్రతిరోజు వాకింగ్ చేస్తే, మనిషికి డాక్టర్ యొక్క అవసరమే ఉండదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్. ఏ.ఎస్.ప్రకాశరావు గారు, సేవా సంఘం గౌరవ అధ్యక్షులు - త్యాడ వేణుగోపాలం గారు, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు- అబ్దుల్ రవూఫ్ గారు, సంఘ సభ్యులు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## డా. అరికతోట కనకరాజు విరాళం



1) భగవాన్ శ్రీ సత్యసాయి పెద్దమందిరం, శ్రీకాకుళం నారాయణ సేవ కోసం 60 మంది వృద్ధులను దత్తత తీసుకుని సక్రమంగా ఆహారం అందిస్తున్నారు. కానీ గ్యాస్ కొరత కారణంగా చెక్క స్టవ్‌పై అంటే పొయ్యిపై తయారు చేసిన ఆహార వితరణ సంతృప్తిగా ఆపడం లేదు. అది నివారించడానికి వారు విద్యుత్ పొయ్యిని కొనుగోలు చేయాలనుకున్నారు. కాబట్టి డాక్టర్ అరికతోట కనకరాజు మరియు ఉమ, నారాయణ సేవను విరామం లేకుండా కొనసాగించడానికి కూర్మన్న మరియు పోలమ్మాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టవ్ కొనుగోలు కోసం రూ. 5000/- విరాళంగా అందించారు.

# ఆలంబన క్షేత్రం

## సాయి కీర్తన జన్మదిన వేడుకలు: ఆశ్రమ వృద్ధులకు భోజనం

శ్రీ త్యాడా ప్రసాద్ కుమార్తె చి. సాయి కీర్తన జన్మదినం సందర్భంగా, విజయనగరం పట్టణంలో, బాబా మెట్ట ఏరియాలో, ఖాదర్ బాబా ఆశ్రమంలో ఉన్న ఎ.టి.కె వెలుగు అనాథల వృద్ధాశ్రమంలో ఉన్న 35 మంది వృద్ధులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరూ పాపను మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది.




## సహాయం అందించిన భాసురి సేవా సంఘం



విశాఖపట్నం నాయుడుతోట వాస్తవ్యులు చిన్నారి పూజ (3 సం.లు) దురదృష్టవశాత్తు ఆడుకుంటూ అక్కడ కాగుతున్న వేడినీటిలో పడిపోయి 35 శాతం కాలిపోయింది. తల్లిదండ్రులు చాలా పేద కుటుంబం. వీధిలో ఉల్లిపాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరు సహాయం కోసం మన సంఘాన్ని ఆశ్రయించారు. వెంటనే స్పందించి ఈ భాసురి సేవాసంఘము దాతల ద్వారా సేకరించిన మొత్తాన్ని రు. 25,000.00 వారికి ఫోన్ పే ద్వారా పంపించడమైనది. సహాయం చేసిన దాతలు అందరికీ పేరు పేరునా ధన్యవాదములు. మీకు మీ కుటుంబ సభ్యులకు దేవుడు చల్లగా చూడాలని మనసారా కోరుకుంటూ..

*- భాసురి శ్రీనివాసరావు,*
*భాసురి సేవా సంఘం వ్యవస్థాపక కార్యదర్శి*

## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ 22 వ ఈవెంట్ ముగింపు

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో ఉన్న నిరుపేద శిష్టకరణ బంధువులకు ఆపదలో ఆదుకుంటూ, ఆర్థిక సహాయం చేస్తున్న శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ అనే వాట్సప్ గ్రూపు ద్వారా. ఈరోజు విశాఖపట్నం కంచరపాలెంలో, బర్మా కాలనీలో నివసిస్తున్న 22 వ ఈవెంట్ బంధువులు 70 సంవత్సరాల వృద్ధ దంపతులు, ఈ వయసులో కూడా శివ శంకర్ టైలరింగ్ చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్న తరుణంలో, అతనికి హార్ట్ బైపాస్ సర్జరీ



చేసుకోవడం వల్ల ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సంగతి శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్ అడ్మిన్స్ కి తెలియడంతో, శ్రీమతి & శ్రీ బగ్గాం శివశంకర్-శకుంతల దంపతులకు ఈ గ్రూపులో 44 మంది సభ్యులు నుండి కలెక్ట్ చేసిన అమౌంట్ 33001/- రూపాయలు ను ఈ గ్రూప్ ప్రధాన అడ్మిన్, కాకినాడ నుండి వచ్చిన శ్రీమతి సంజుక్త ప్రసాద్ గారు మరియు మరొక అడ్మిన్ విజయనగరానికి చెందిన త్యాడ ప్రసాద్ గారు మరియు గ్రూప్ సభ్యులు బగ్గాం జోగారావు గారు మరియు బలివాడ తిరుపతిరావు, రవికుమార్ గారి సమక్షంలో, అమౌంట్ ను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అడ్మిన్ సంజుక్త మేడం గారు మాట్లాడుతూ, ఈ 22వ ఈవెంట్ కి ఎవరైతే శివశంకర్-శకుంతల దంపతులకు ఆర్థికంగా సహాయం చేసారో వారందరికీ కూడా పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే తదుపరి ఈవెంట్లు అన్నిటికీ శిష్టకరణ బంధువులకు తప్పకుండా ఆర్థిక సహాయం చేస్తూ, వీలైనంత మేరకు కార్యక్రమానికి కూడా హాజరవాల్సిందిగా కోరడమైనది. ఈ సందర్భంగా 22 ఈవెంట్ కోసం ప్రత్యేకించి విశాఖపట్నం వచ్చిన ప్రధాన అడ్మిన్ అయిన శ్రీమతి & శ్రీ సంజుక్త ప్రసాద్ గారికి మరొక అడ్మిన్ అయిన త్యాడ ప్రసాద్ మరియు గ్రూప్ సభ్యులు కలిపి చిరు సన్మానం చేయడం జరిగింది. ఇంతటితో 22వ ఈవెంట్ ముగించ

# ఆలంబన క్షేత్రం

## శివతేజ పట్నాయక్ సేవా కార్యక్రమాలు



1) అంపోలు గ్రామంలో ఒక నిస్సహాయ కాన్సర్ బాధిత కుటుంబానికి, జూహిత్ నందన్ క్రిష్ణ ట్రస్ట్ రూ. 40 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం ట్రస్ట్ అధ్యక్షులు ఉర్లాన గోపాల క్రిష్ణ, ట్రస్ట్ కన్వీనర్ బగాది ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఈ కుటుంబానికి చేయూత అవసరమని, నెలవారి సేవలో భాగముగా లివర్ కాన్సర్ తో బాధపడుతున్న హేమంత్ కుటుంబానికి, సామాజిక సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయక్ అందించిన సమాచారం మేరకు, మా స్నేహితులు, దాతల సహకారంతో, హేమంత్ కు ఆర్థిక భరోసా కల్పించామన్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా హేమంత్ కుటుంబానికి దాతలు సహకరించారని, ఇప్పుడు లివర్ మార్పిడి చెయ్యాల్సిన అవసరముందని, అందుకు సుమారు 30 లక్షల వరకు అవసరమన్నారు. ఉర్లం శివతేజ పట్నాయక్ మాట్లాడుతూ చేతికి అందొచ్చిన హేమంత్ ఇంటికే పరిమితమవ్వటంతో ఆర్థిక సమస్యలతో కుటుంబం సతమతమవుతున్నారని, మనసున్న దాతలు ఈ కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ఆయన చరవాణిని సంప్రదించాలని, లేదా ఫోన్ పే (9804020039) ద్వారా సహాయమందించాలని శివతేజ పిలుపునిచ్చారు.



2) పశువులకు రక్షణ ఎక్కడని, సామాజిక సేవకులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. ఒక ప్రకటనలో. నగరంలో మూగ జీవులు, ఆవులు (గోమాతలు) ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై, ప్రభుత్వాధికారులు, పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టిసారించాలని, వాతావరణంలో మార్పుల వల్ల, వర్షాభావ పరిస్థితుల వలన పశువులకు అవసరమైన పచ్చిగడ్డి, ఎండుగడ్డి లభ్యత తగ్గిందని, దీనివల్ల ఆవుల పోషకాహారంలో లోపాలు ఏర్పడి పాల ఉత్పత్తి తగ్గిపోతుందన్నారు. కొండ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న గ్రామాల్లో, మారుమూల గ్రామాల్లో పశువైద్యశాలలు అందుబాటులో లేకపోవడం వల్ల ఆవులను కాపాడటానికి రైతులు కష్టపడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.


**Free Medicines**

**by courier for 100 days**

SOLEN PHARMACEUTICALS

*Enriching lives......*

1. Solcal - Calcium Citrate 1000 mg+Vitamin D3.200 IU+Mg+Zinc.
2. Solfer - XT - Ferrous Ascorbate 100mg+Folic acid 1.5mg(Iron).
3. S-Fenac -Acelofenac 100 mg+Paracetamol 350 mg.

- Medicines are WHO-GMP Certified.
- Take your Doctor’s approval.
- For Sistakaranam Families.
- Your details will be kept confidential.

**CONTACT: 8074800939**


## APSKWA మరియు EGDSKA చే కాకినాడలో సహాయక కార్యక్రమాలు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘ (APSKWA) అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ హేమాసుందర్ కాకినాడకు విచ్చేసి, స్థానిక ఫండమెంటల్ హాస్పిటల్‌లో వెన్నుపూస సంబంధిత వ్యాధితోచికిత్స పొందుతున్న టెక్కలి రామలింగేశ్వరరావు గారి ఆరోగ్య పరిస్థితిని పరామర్శించారు. వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నిధులు అందేలా ప్రయత్నం చేస్తానని శ్రీ రాజా గారు తెలిపారు. ఇటీవల చిన్న వయసులో మరణించిన డబ్బిరు యశ్వంత్ గారి తల్లిదండ్రులను కూడా పరామర్శించి, వారికి వీలైనంత త్వరగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. మెరుగైన వైద్యం మరియు సీఎం రిలీఫ్ ఫండ్ వచ్చేలా డాక్టర్స్ తో రాజా గారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా (EGDSKA) శిష్టకరణ సంఘ అధ్యక్షులు శ్రీ గోపాల్ పట్నాయక్ గారు, శ్రీ సదాశివుని చలపతి గారు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి సంయుక్త పట్నాయక్ గారు, శ్రీ పి.వి. రమణమూర్తి గారు, శ్రీమతి రావుపల్లి ఉషారాణి గారు తదితరులు పాల్గొన్నారు.

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్



## కేపిఎల్ బెహరా వెంకట సూర్య కుమార్ మోమోరియల్ టోర్నమెంట్

8-5-2026 నాడు తగరపువలస పట్టణం లో కీ.శే. బెహరా వెంకట సూర్య కుమార్ జ్ఞాపకార్థం ఆయన పేరిట తగరపువలస బంతాట మైదానంలో, వైసిపి పార్టీ భీమిలి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంఘం మహిళా అధ్యక్షురాలు శ్రీమతి. డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ గారు తన సొంత నిధులతో కే.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ అంగరంగ వైభవంగా ప్రారంభించడం జరిగింది. టోర్నమెంట్ లో బాగంగా ప్రశాంతి పట్నాయక్ టాస్ వేసి టోర్నీ ని ప్రారంభించారు.

బింగి హరి కిరణ్ రెడ్డి బౌలింగ్ చేయగా అక్కరమాని రామానాయుడు, ప్రశాంతి పట్నాయక్, జీరు వెంకట రెడ్డి లు బ్యాటింగ్ ఆడి మైదానంలో సందడి చేసారు. టీమ్ కెప్టేన్ లు ముఖ్య అతిదులకు క్రీడాకారులను పరిచయం చేయగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.

అనంతరం శ్రీమతి.ప్రశాంతి పట్నాయక్ గారు మాట్లాడుతూ నా సొదరుడు వెంకట్ సూర్య కూడా క్రీడలపై మక్కువ ఎక్కువ అని, మంచి షటిల్ క్రీడాకారుడు గా పేరు సంపాదించుకున్నారని అన్నారు. ఆయన భౌతికంగా మా మధ్య లేకపోయినా ఆయన సంపాదించుకున్న మంచి పేరు తో చిరంజీవి గా అందరి మనసుల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఆయన పేరు మీద ఈ టోర్నీ నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అని, క్రీడలు ను సరదాగా చూడాలని ఆటలో గెలుపు ఓటములు సహజమని, గెలుపు మరో గెలుపు కు స్ఫూర్తి అయితే ఓటమి రాబోయే గెలుపు కు నాంది అని అన్నారు. ఈ టోర్నీ లో 5 టీమ్ లు పాల్గొంటాయని 8-5-2026 శుక్రవారం నాడు ప్రారంభమై 10-5-2026 ఆదివారం తో ముగిస్తాయని, ముగింపు రోజు ముఖ్య అతిథి చేతులు మీదుగా విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుంది అని నిర్వాహకులు పందిరి విజయ్ తెలిపారు.

వీరికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేద్దాం.



## ఠాగోర్‌కు నివాళి

నగరంలోని శాంతినగర్ కాలనీ లో గల "గాంధీస్మృతివనం" లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళి. కార్యక్రమంలో ఠాగూర్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ సాలీహుండం రవి కుమార్, చౌదరి రాధాకృష్ణ, భోగెల ఉమామహేశ్వర రావు, జి. ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.








## శ్రీ బెలగాం జయబాబు తో ప్రముఖ నాయకుల ఆత్మీయ కలయిక



ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు, శిష్టకరణ సంఘ రాష్ట్ర నాయకులు, పార్వతీపురం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీ బెలగాం జయబాబు గారిని పార్వతీపురంలో ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా సందర్శించారు. రాష్ట్ర శిష్టకరణ సంఘ అధ్యక్షులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ శిష్టకరణ సాధికారాసమితి కన్వీనర్ శ్రీ అక్కుమహంతి రాజా గారు కలసిన సందర్భం. ఈ కార్యక్రమంలో శ్రీయుత బాసంగి తిరుపతి రావు, బలివాడ సత్యారావు, సాలూరు మోహనరావు పాల్గొన్నారు.

## సౌభ్రాతృత్వ పుట – మహారాష్ట్ర



# పదవీ విరమణ సందర్భంగా శ్రీ కృష్ణకు నాగ్‌పూర్ అసోసియేషన్ సన్మానం

నాగ్‌పూర్‌లోని ఎస్‌ఈసీ రైల్వేలో సీనియర్ ట్రైన్ ప్యాసింజర్ మేనేజర్‌గా పదవీ విరమణ చేసిన శ్రీ దబ్బిరు ఎం. కృష్ణను, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన సిష్టకర్ణం అసోసియేషన్ 02.06.2026న సన్మానించింది.

అధ్యక్షుడు డి. కృష్ణ కుమార్, కార్యదర్శి రమేష్ పట్నాయక్, కోశాధికారి పి. శ్రీనివాస్, శ్రీ బి.ఆర్. బాబు, ఎస్. బాలసుబ్రమణియం, ఎన్. రమేష్ పట్నాయక్, కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలు శ్రీమతి డి. శైలజ తదితరులు హాజరై ఈ కార్యక్రమాన్ని ఘన విజయం సాధించేలా చేశారు.




## సౌభ్రాతృత్వ పుట – ఒడిశా



# ప్రపంచ ఎర్త్ డే సందర్భంగా డా. భీమారావు గారి సత్కారానికి సంబంధించిన మరిన్ని దృశ్యాలు

ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ESCI) హైదరాబాద్ 22-4-2026న ఎర్త్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించిందని మేము గత నెలలో నివేదించాము. అదే ఈవెంట్ నుండి మరికొన్ని విజువల్స్ ఇక్కడ ఇవ్వడం జరిగింది.




Dr. Prof. Raghupatruni Bhima Rao, Chairman of ESCI management & formerly CSIR Chief Scientist,is being felicitated by Dr. G. Vivek Venkataswamy, Minister for Labour, Employment, Training and Factories, Government of Telangana on 22nd April, 2026 during the World Earth Day and National Conference on Rare Earths & Electrical Vehicles, at the auditorium of the Engineering Staff College of India, Gachibowli, Hyderabad under the Institution of Engineers India, Kolkata.





# సౌభ్రాతృత్వ పుట – కలం స్నేహితులు

## శతావధానంలో పృచ్ఛకుడినిగా నారాయణరావు

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ సౌజన్యంతో, రవీంద్రభారతి, హైదరాబాద్ లో 27,28 మే జరిగిన సురవరం ప్రతాపరెడ్డి 130 వ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చైతన్య సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ మలుగ అంజయ్య అద్భుతంగా చేసిన శతావధానంలో పృచ్ఛకుడినిగా అవకాశం అందించి, శతాధిక పృచ్ఛకులను సగౌరవంగా సత్కరించి, కార్యక్రమాన్ని ఆద్యంతం అబ్బురపరిచే విధంగా నిర్వహించిన నిర్వాహక దురంధరులకు కృతజ్ఞతలు తెలియచేసిన శ్రీ మోటూరి నారాయణరావు, హైదరాబాద్.






## బొబ్బిలి కళా ఉత్సవాల్లో తిరుమలరావుకు సత్కారం



విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరుగుచున్న శ్రీశ్రీశ్రీ దాడితల్లి సరేపోలమ్మ తల్లి పండగ సందర్భంగా నిర్వహించిన బొబ్బిలి కళా ఉత్సవాల వేదికపై పాలఖండ్యాం ఎంపియుపి పాఠశాలలో సాంఘిక శాస్త్రోపాధ్యాయునిగా పనిచేస్తున్న కుదమ తిరుమలరావు ఘన సన్మానం పొందారు. బొబ్బిలి శాసనసభ్యులు ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు బేబీనాయన, బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ తెంటు లక్ష్మునాయుడు, స్థానిక కళాభారతి అధ్యక్షులు నంబియార్ వేణుగోపాలరావుల నేతృత్వంలో నిర్వహించిన కవిసమ్మేళనంలో తిరుమలరావు ఈ సత్కారం పొందారు. కవిసమ్మేళనం నిర్వాహకులు చింత రమణ, వ్యాఖ్యాత కిలపర్తి దాలినాయుడు, సమన్వయకర్త మీసాల చినగౌరునాయుడుల సౌజన్యంతో బొబ్బిలి వేణుగోపాలస్వామి ఆలయ సమావేశ మందిరంలో జరిగిన కవి సమ్మేళనంలో కవితను ఆలపించి సభాసదుల ప్రశంసలు పొందిన తిరుమలరావును అభినందిస్తూ శాలువా, ప్రశంసాపత్రం, కానుకలతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా జరిగిన కవిసమ్మేళనం



శ్రీకాకుళం: తెలుగు రచయితల వేదిక ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక శాంతినికేతన్ కళాశాలలో తెరవే ప్రధాన కార్యదర్శి రఘుపాత్రుని వెంకటరమణమూర్తి నిర్వహణలో 116 వ నెల నెలవారీ సాహితీ సమ్మేళనం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు యు. నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, కుప్పిలి త్రినాథరావు ముఖ్య అతిథిగా, డబ్బీరు వెంకట రమణమూర్తి ప్రత్యేక ఆహ్వానితునిగా పాల్గొన్నారు. కవులు సమాజ నిర్దేశకులని, తమ రచనలద్వారా సామాజిక స్పృహ కల్పించవలసిన బాధ్యత కవులపై ఉన్నదని వక్తలు ఉద్బోధించారు. కారక్రమంలో కవులు భోగెల ఉమామహేశ్వరరావు, వాడాడ శ్రీనివాస్, కె. త్రినాథరావు, డి. వి. రమణమూర్తి, ఐ. యన్. డి ప్రసాద్, ఆర్. వి. రమణమూర్తి, యు. నాగేశ్వర రావు, యం. ఐ. పాపయ్య, టి. గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.







## చిత్ర కవితలు – మే 2026

గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. ఏప్రిల్ - 2026 నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*










# Kalam Snehitulu

## కవిత్వం: సమాజ హితాన్ని కాంక్షించే శక్తి

సహృదయ సాహితి సంస్థ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్లోని ఒక ప్రైవేటు కళాశాల ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన కవుల స్వీయ కవితా పఠనం, కవి సమ్మేళనం సమాజ సంక్షేమాన్ని కాంక్షించే కవితలతో సాగింది. సంస్థ కార్యదర్శి సిహెచ్.చిన సూర్యనారాయణ స్వాగతో పన్యాసం చేస్తూ అతిథులను పరిచయం చేశారు. కె.రామ్ ప్రసాద్ ప్రార్థనతో సభ ప్రారంభమైంది. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ తన స్వీయ రచన 'ప్రభాకిరణాలు' గురించి ప్రస్తావిస్తూ మంచి కవితా లక్షణాలు ఉటంకిస్తూ అక్షరమే మనకు రక్ష, అది అక్రమార్కులకు శిక్షగా మారాలన్నారు. సమాజాన్ని మార్చేలా ప్రతి కవి కవిత్వగమ్యాన్ని తెలుసుకోవాలన్నారు. కవిత్వం సమాజహితం కోరాలని, మానవతా మనుగడకు పునాది వేసేలా, ప్రతి అక్షరం మనలో చైతన్యం కలిగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారత్న డా.డి.వి. సూర్యారావు 'వర్ష రుతువు' కవితను చదివి అలరించారు. కవి సమ్మేళనంలో సోమంచి వినయ్, సహృదయ సాహితి, కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న శేఖరమంత్రి ప్రభాకర్, భూషణ్, డా.కె.వి.ఎస్.మూర్తి, కె.రామ్ ప్రసాద్, డా.కె.విశ్వేశ్వరరావు, కొత్తూరు రమణ, కుప్పిలి భీమేశ్వర రావు, పి.గణేశ్వరరావు, జి.సత్యనారాయణ మూర్తి, రాంపిల్ల శివాజీ, మళ్ల జ్యోతిర్మయి, జి.కె. సుబ్రహ్మణ్యం తదితరులు కవితలతో ఆకట్టుకున్నారు. భీమేశ్వర రావు వందన సమర్పణతో సభ ముగిసింది.



## కలం స్నేహితులు కళావేదిక

ఈ పేరే నభూతో న భవిష్యత్

అంతర్జాలంలో అంతర్జాతీయంగా

ప్రశంసలు అందుకున్న మన కలం స్నేహితులు కవన రంగాన కదం తొక్కిన మహోన్నత శిఖరం

మన బాషపై మన యాసపై నిరంతరం పట్టువిడవని బాషా విద్యార్థులు మన కరణకవనాలు

ప్రశంసలు మన మనసుల్లో ఉండాలే మన వాట్సాప్ గ్రూప్ ఏమైనా కార్యక్రమాలు జరిగినపుడు మనం ఒకదగ్గర కలసి మాటాడినపుడు మేము కలం స్నేహితులం అని సగర్వంగా

చిరునవ్వులు చిందిస్తూ! ముఖచిత్రం చిరునవ్వుతో వెలుగు తుంటే ఏమి ఆనందం

ఆ ఆనందానికి అవధులు ఉన్నవా

అన్నట్లు మన మనసులు అంత నిష్కలషంగా వెలిగిన జ్యోతి కుసుమాలు

కలం కు కులం కి అవినాభావ సంబంధం మన బంధం

కలం స్నేహితులే ప్రపంచమిచ్చిన ప్రశంసలు తో కూడిన గ్రూపు మనం కు మనం

ప్రత్యేకంగా ప్రశంసించుకోవలసిన అవసరం లేదు మనకు మనమే మనం మనమే కలం స్నేహితులం

ఏదేశమేగినా ఎందుకాలిడిన పొగడరా నీ కలం భారతిని

ఏదైనా కలం స్నేహితులు అడ్మిన్ బృందం గొప్పతనం నభూతో న భవిష్యత్ అని చెప్పక తప్పదు కులం స్నేహితులారా!కలం స్నేహితులారా!

నిరంతరం వారం రోజులలో ఏదో కార్యక్రమం చేస్తూ! వ్యక్తిగత ప్రశంసలు కు తావు లేకుండా ఎదుటి వ్యక్తి విసుగు చెందక రాసిన రాత చదివి వినుపించునటుల ఎంత హుందాగా ముందుకు సాగిన బాషా కిరణం ఈ శిష్టకరణం

చిత్రకవితలు న్యస్తాక్షరి మొదలగు బాషావెలుగులు ఈ కలం కరణాలు

మన సపరివార కుటుంబ ఆభరణాలు అని చెప్పక తప్పదు

*బలివాడ సత్యారావు*

*కలం స్నేహితులు కళావేదిక అడ్మిన్ బృందం*

## నవసాహితి ఇంటర్నేషనల్ వారి పుస్తకావిష్కరణ

నవసాహితి ఇంటర్నేషనల్ వారి పుస్తకావిష్కరణ సభలో నేడు 7-5-2026 విశాఖపట్నం లో





## అన్నమాచార్య జయంతుత్సవంలో శేఖరమంత్రి ప్రసంగం

అన్నమాచార్య జయంతుత్సవం సభలో సంగీత, సాహిత్య కార్యక్రమంలో ప్రసంగిస్తున్న శేఖరమంత్రి ప్రభాకర్ రావు 2-5-26



# వివాహ వేదిక



Vivaha Vedika

వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | సాయి శిరిష |
| ఇంటిపేరు | సుందరిగారి |
| తండ్రి పేరు | ఎస్.కృష్ణారావు |
| గోత్రం | నాగేశ్వరుడు |
| పుట్టిన తేది | 23-Nov-2001 |
| నక్షత్రం | శతభిష |
| ఎత్తు | 5' 2" |
| రంగు | తెలుపు |
| వృత్తి | |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | భావన |
| ఇంటిపేరు | సాధశివుని |
| తండ్రి పేరు | ఎస్. భీష్మారావు |
| గోత్రం | శ్రీవాస్తవ |
| పుట్టిన తేది | 14-Nov-1996 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 4" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి బాష్ |
| పనిచేసే స్థలం | జర్మనీ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | తేజో నివేదిత |
| ఇంటిపేరు | దశమంతరావు |
| తండ్రి పేరు | డి. సతీష్ |
| గోత్రం | ఆల్విష్ |
| పుట్టిన తేది | 8-Sep-1997 |
| నక్షత్రం | విశాఖ |
| ఎత్తు | 5' 2" |
| రంగు | |
| వృత్తి | ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నాలు |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | హేమంత్ వంశీ |
| ఇంటిపేరు | నడుకూరు |
| తండ్రి పేరు | ఎస్. వెంకట్రావు |
| గోత్రం | కౌశ్యప |
| పుట్టిన తేది | 9-Apr-1995 |
| నక్షత్రం | పుష్యమి |
| ఎత్తు | 5'11" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి కాగ్నిజెంట్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | జయ ప్రసాద్ సిరాజ్ |
| ఇంటిపేరు | జయానా |
| తండ్రి పేరు | శ్రీనివాస్ రావు |
| గోత్రం | వసిష్ఠ |
| పుట్టిన తేది | 7-Nov-1997 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 6 |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MDS |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | నాగ వెంకట సుందీప్ |
| ఇంటిపేరు | రౌటులా |
| తండ్రి పేరు | వెంకటేశ్వర రావు |
| గోత్రం | కౌశ్యవస |
| పుట్టిన తేది | 19/11/0093 |
| నక్షత్రం | శ్రావణ |
| ఎత్తు | 5' 7" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి అర్థానో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | MS |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | గీతం |
| ఇంటిపేరు | కలైవల్లి |
| తండ్రి పేరు | త్రినాధ రావు |
| గోత్రం | నాగేశ్వర |
| పుట్టిన తేది | 9-Jun-1993 |
| నక్షత్రం | ధనిష్ఠ |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | వెంకట సత్య శ్యామ్‌ప్రసాద్ |
| ఇంటిపేరు | అల్లైనా |
| తండ్రి పేరు | ఎ.వి.సర్వమంగళ రావు |
| గోత్రం | కౌశ్యప |
| పుట్టిన తేది | 23-Sep-1993 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 8" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఇల్లుఫిన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | సాఫ్ట్‌వేర్ |

### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి: https://skiv.online/VivahaVedika/ ... వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# వ్యవస్థాపక సీమ

## SB క్రియేషన్స్

విజయనగరం లో RTC కాంప్లెక్స్ దగ్గరలో SB క్రియేషన్స్ అనే చక్కని మోడర్న్ పర్సనలైజ్డ్ గిఫ్ట్ షాప్ ను కొత్తగా ప్రారంభించారు మన శిష్ట కరణం యువ వ్యాపారవేత్త చి శాలిహుండాం భార్గవి (శ్రీ శాలిహుండాం ముకుందరావు గారి కుమార్తె). మీ బంధువులకు, మిత్రులకు తెలియపరచండి. ఈమె శ్రీ రఘుపాత్రుని రమేష్ గారి మేనకోడలు.

పూర్తి వివరాలు వారి ప్రకటన ఫోటో లో ఉన్నాయి. ప్రత్యేక సందర్భాలు/వేడుకల కోసం ప్యాకేజీ డీల్స్ (కీచైన్‌లు, యాక్సెసరీలు మొదలైనవి) అందుబాటులో ఉన్నాయి. షిప్పింగ్ సౌకర్యం కలదు, ఛార్జీలు దూరాన్ని బట్టి ఉంటాయి.










# ఆరోగ్యమస్తు

## కాలేయ వ్యాధులు నివారణ సాధ్యమే - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

మన శరీరములో కాలేయము అనేది అతిపెద్ద గ్రంథి మరియు అన్నిటికన్నా అతి ముఖ్యమైన సంక్లిష్ట అవయవము. జీవక్రియల వంటివి చేయడమే కాక వివిధ ప్రోటీన్లు సంశ్లేషణ మరియు శరీరంలోని విష పదార్థాలను శరీరం నుండి బయటకు పంపించును, జీర్ణక్రియకు బయలు ఉత్పత్తి చేయను .రోగనిరోధక శక్తిని పెంచి, విటమిన్లు వంటి పోషకాలు నిల్వ చేస్తుంది,రక్తం గడ్డకట్టడానికి గాయాలు త్వరగా మానడానికి కావలసిన ఎంజైములను ఉత్పత్తి చేస్తుంది. ఇంతటి ముఖ్యమైన కాలేయ వ్యాధుల గురించి అవగాహన అందరికీ అవసరం ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా ది పి ఎం పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ జిల్లా కన్వీనర్ ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు సమాజ సేవలో భాగంగా కాలేయ వ్యాధులను గూర్చి అవగాహన ఏర్పరచారు ఈ క్రింది విధంగా కాలేయ వ్యాధులు రకాలు - కారణాలు ఏమనగా - కాలేయానికి వచ్చే వ్యాధుల్లో హెపటైటిస్ ఏ బి సి డి ఈ అనే రకాలు ఉన్నాయి. హెపటైటిస్ ఏ మరియు ఈ లు కలుషిత మైన మంచినీరు, ఆహారం వలన వచ్చును, శారీరక శ్రమ లేకపోవడం వలన స్థూలకాయం పెరిగి తద్వారా కాలేయంలో కొవ్వు పెరిగి ఫ్యాటీలివర్ వస్తుంది, అశ్రద్ధ చేస్తే లివర్ సిర్రోసిస్కు దారితీయును, గాడి తప్పిన ఆహారపు అలవాట్లు, జంక్ ఫుడ్ లో మరియు మసాలా కారం, పులుపు, తినడం వలన కొన్ని రకాల కార్బోనేట్ పానీయాలు తాగడం వలన, ధూమపానం, మద్యపానం వలన, అయితే హెపటైటిస్-బి మరియు సి చాలా ప్రమాదకరమైనవి.లక్షణాలు ఏమనగా - తీవ్రమైన జ్వరం, వాంతులు,వికారం, కామెర్లు, చర్మంమీద దురదలు, మూత్రం పసుపు రంగులో రావడం, కళ్ళు పసుపు పచ్చ రంగులో ఉండడం,శరీరం కూడా పసుపు పచ్చ రంగులో ఉండడం, ఆకలి తగ్గిపోవడం, బరువు తగ్గిపోవడం, మరియు కాళ్ళు వాపులు ఉండడం, పొట్ట పొంగడం, ఒకవేళ కాలేయం సిర్రోసిస్ దశలో ఉంటే వాంతి లో రక్తం పడడం, మలంలో రక్తం పడడం, పొత్తికడుపులో నిలిచిన ద్రవము, ఊపిరి సరిగ్గా ఆడకపోవడం, నీరసం, నిస్సత్తువ వంటి లక్షణాలు... దీనికి నివారణ - జాగ్రత్తలు _ చికిత్స - ఏమనగా - ప్రతిరోజు వ్యాయామం చేయాలి,ఆహారపు అలవాట్లను అదుపులో పెట్టుకొని, జంక్ ఫుడ్ మసాలాలు, పులుపు, కారం పొడి తినకుండా ఉండాలి. ఊబకాయానికి దూరంగా ఉండాలి, పరిశుభ్రమైన మంచి నీరు, వేడి వేడి ఆహార పదార్థాలు తినాలి, చిన్న కాలేయ సమస్యలు వచ్చిన వెంటనే డాక్టర్ని సంబంధించి తగిన వైద్యం తీసుకోవాలి, చికిత్సలో భాగంగా నివారణ మందులు ఎక్కువగా వాడకపోవడం, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, అయితే లివర్ సిర్రోసిస్ లేదా లివర్ క్యాన్సర్ లో బయాప్సీ చేస్తారు రోగ నిర్ధారణ పరీక్షలు ఏమనగా - రక్త పరీక్షలు అనగా లివర్ ఫంక్షన్ టెస్ట్, అల్ట్రాసౌండ్ అబ్డామిన్, సి.టి స్కాన్ & ఎం ర్ ఐ అబ్డామిన్ కాలేయ జీవాణు పరీక్ష లేదా బయాప్సీమొదలైనవి.... మద్యపానం ధూమపానానికి దూరంగా ఉండాలి. ఏదిఏమైనప్పటికీ వ్యాధి ప్రారంభ దశలోనే సంబంధిత వైద్యుడిని సంప్రదిస్తే మంచిది. పై విధంగా సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు కాలేయ వ్యాధులు వాటి కారణాలు, జాగ్రత్తలు, వ్యాధి నివారణ చికిత్స, పై పూర్తి అవగాహన కలిగించారు తన వైద్య సేవలు నిరంతరము అందుబాటులో ఉంటాయని తెలిపారు


Vaartha Vishakapatnam main - Latest News & Updates 27 Apr 2026

వార్త

కాలేయ వ్యాధులు నివారణ సాధ్యమే డా.కుప్పిలి సురేష్ బాబు

# ప్రతిభాస్థలి

## శ్రీకాకుళం నాట్య ఉపాధ్యాయురాలి గిన్నిస్ వరల్డ్ రికార్డు



శ్రీకాకుళం పట్టణానికి చెందిన శిష్టకరణం నాట్య గురువు, గణిత ఉపాధ్యాయిని శ్రీమతి నిడగంటి పట్నాయకుని కవిత (NP Kavita) వారు నిర్వహిస్తున్న సంస్థ సత్యసాయి నృత్య కళానికేతన్ విద్యార్థినుల తో కలిసి 2025 డిసెంబర్ లో జరిగిన భారత్ ఆర్ట్స్ అకాడమీ కూచిపూడి కళా వైభవం నృత్య ప్రదర్శనలో పాల్గొని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ ను స్వంతం చేసుకున్నారు. వీరు మొదట్లో ప్రముఖ కూచిపూడి నాట్య గురువు శ్రీ రఘుపాత్రుని శ్రీకాంత్ గారి వద్ద నృత్యం నేర్చుకున్నారు.

25-5-2026 నాడు పూరి లో జరిగిన జగన్నాథ్ నృత్య మహోత్సవం లో కూడా వీరి విద్యార్థులు నృత్యప్రదర్శన ఇచ్చి ఆహూతుల ప్రశంసలందుకున్నారు.

https://share.google/i5q1a36lLj7YHy5mN

# మన యూట్యూబర్లు

## బలదారి నాగశ్రీ వీడియోలు కొన్ని

1. సుబ్బలక్ష్మి సుఖీభవ

https://youtu.be/6PesFXqpPbU?si=GglIULA7psflP2N5




2. కథ కంచికి

https://youtu.be/pOf6ruSsBb0?si=q7Vq6AgGIYFxs91W




3. ఊసులు

https://www.instagram.com/reel/DXCq8V_iHOL/?igsh=dDF4bnEzbHZqbWdx



## పివిఎస్ మధుసూదన్: యూట్యూబ్ స్టార్ విద్యావేత్త

నా పేరు పివిఎస్ మధుసూదన్, రఘు ఇంజనీరింగ్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, విశాఖపట్నం. నా యూట్యూబ్ చానెల్, మధు ఎడ్యు అలర్ట్స్, 50 వేల సబ్స్క్రైబర్లు, 50 లక్షల వీక్షణలు, మరియు 170 వేల గంటల ప్రేక్షణ గంటలు ఉన్నాయి. నేను లేఖ అవార్డు అందుకున్నాను. నా పూర్తి పేరు పట్నాయకుని వేంకట సూర్య మధుసూదన్.




## డాక్టర్ కృష్ణ నాగమంత్రి కొత్త ప్రేరణాత్మక ప్రసంగాలు



ప్రియమైన స్నేహితులకు,

నమస్కారం!

1) 'రోజూ 5 నిమిషాల న్యూరోబిక్స్ – అద్భుత ఫలితం! (మెదడు శక్తిని డబుల్ చేసే సింపుల్ టెక్నిక్!)' అనే నా కొత్త YouTube వీడియో విడుదలైంది. ఈ చిన్న వీడియోలో, మీ మెదడు శక్తిని పెంచే రహస్యాన్ని సైకాలజీ ఆధారంగా సులభంగా అర్థమయేలా వివరించాను. దయచేసి వీడియోను చూసి, మీ అమూల్యమైన అభిప్రాయాన్ని కామెంట్‌లో తెలియజేయండి. ఈ వీడియో ఉపయోగకరమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా, నా వృత్తిపరమైన ఎదుగుదలకు కూడా సహాయపడుతుంది. మీ స్నేహితులతో షేర్ చేయండి మరియు నా చానల్‌ను సబ్‌స్క్రైబ్ చేయండి.

https://youtu.be/jkANWMWRwLo?si=hWKOxjcLG8UT6Ls6

2) "నెగటివ్ ఆలోచనలను ఆపే సింపుల్ ట్రిక్! (Overthinking & Negative Thinking కి చెక్ పెట్టే 5-4-3-2-1 CBT Technique!)" అనే నా కొత్త YouTube వీడియో విడుదలైంది ఈ చిన్న వీడియోలో, నెగటివ్ ఆలోచనలను తగ్గించి, మనసును ప్రశాంతంగా ఉంచేందుకు ఉపయోగపడే సింపుల్ సైకాలజీ టెక్నిక్‌ను సులభంగా వివరించాను.

దయచేసి వీడియోను చూసి, మీ విలువైన అభిప్రాయాన్ని కామెంట్‌లో తెలియజేయండి, షేర్ చేయండి మరియు నా చానల్‌ను Subscribe చేయండి

వీడియో లింక్:

https://youtu.be/Q-Zd1rOL_NU?si=CSsTinRbxMxN75dG

—డాక్టర్ కృష్ణ

మనస్తత్వవేత్త & జీవన కోచ్

## ఐక్యవేదిక విశేషాలు

### బాక్స్ క్రికెట్ ఆడిన శిష్టకరణాలు

02-05-2026 సాయంత్రం మియాపూర్‌లోని మాన్‌సో స్పోర్ట్జ్ 2.0 అరేనాలో శిష్టకరణం ఐక్యవేదిక నిర్వహించిన "బాక్స్ క్రికెట్" కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన దాదాపు 20 మంది భావి తరం శిష్టకరణాలు పాల్గొన్నారు. క్రికెట్ మ్యాచ్‌ల అనంతరం శ్రీమతి కామేశ్వరి (శ్రీ వంశీ రఘుపాత్రుని గారి ధర్మపత్ని) క్రీడాకారులకు తేలికపాటి విందు ఏర్పాటు చేసారు.









### ఐక్యవేదిక ఐటీ కార్యక్రమాలకు భావి తరం శిష్టకరణాల ప్రోత్సాహం



గత కొద్ది నెలలుగా వరుసగా నిర్వహించిన క్రికెట్/స్పోర్ట్స్ ఈవెంట్లలో పాల్గొని స్ఫూర్తిచెందిన యువ శిష్టకరణాలలో కొందరు ఐక్యవేదిక ఐటీ కార్యక్రమాలలో సహకరించడానికి ముందుకు వచ్చారు.

వీరిలో అనిల్ వాండ్రంగి, అరుణ్ బలివాడ, సుమన్ పట్నాయక్, వెంకట్ వత్షల్ మొదలైనవారు ఉన్నారు. ప్రతి వారం, నరహరినాథ్, నరేష్, విజయ శేఖర్ మొదలగుఐక్యవేదిక దిగ్గజాలతో సమావేశాలు ప్రారంభించారు. మే నెలలో 4 ఆన్లైన్ సమావేశాలు నిర్వహించారు.

SKIV వెబ్సైట్ నవీకరణ, కోర్నో బాషా నిఘంటువు, వివాహ వేదిక నవీకరణ, లేఖ అవార్డ్స్ సంబంధిత యాప్స్, కుల జనగణన మొదలైన ప్రాజెక్టుల పై చర్చిండం జరిగింది.

ఈ సంవాదాల నుండి వెలువడిన ఒక గుర్తించదగిన ప్రస్తావన ఏమిటంటే, పైన సూచించిన ప్రాజెక్టుల నిర్వహణ ప్రక్రియలో శిష్టకరణ విద్యార్థులకు, శిష్టకరణాలు నడిపించే ఐటీ సంస్థల సహకారంతో, ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించాలనే ఆలోచన. ఈ సహకార భాగ్యస్వామ్యాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

### విజ్ఞప్తి

మా కార్యకలాపాలకు ఆర్థిక సహకారం అందించాలని సంఘ సభ్యులందరికీ మా హృదయపూర్వక విజ్ఞప్తి. ఎంత మొత్తమైనా మా బృందానికి మరింత స్ఫూర్తినిస్తుంది. మీ ధన సహాయం ఈ పక్కన ఇచ్చిన ఏ పద్ధతిలోనైనా చేయవచ్చు.

*గమనిక: పారదర్శకతకు కట్టుబడి, ఐక్యవేదిక యొక్క ఆర్థిక నివేదికలు అందరి పరిశీలనకు అందుబాటులో ఇక్కడ ఉన్నాయి.*

**Scan & Pay**

**UPI** sistakaranamikyavedika@cnrb

**A/c Transfer**
Name: Sistakaranam Ikyavedika
Bank: Canara Bank
Branch: Hyderabad Gauthamnagar
Account No.: 120031417406
IFSC: CNRB0008686

### లేఖకు సబ్ స్క్రైబ్ చేయడం ఎలా?

ప్రతి నెలా మొదటి ఆదివారం శిష్టకరణం లేఖను 100కు పైగా శిష్టకరణం వాట్సప్ గ్రూపుల్లో పోస్ట్ చేస్తున్నాము. మీరు ఇప్పుడు నెలనెలా వచ్చే శిష్టకరణం లేఖ (ఆంగ్లం మరియు తెలుగు) యొక్క మీ వ్యక్తిగత కాపీకి (ప్రస్తుతం ఉచితం) సబ్ స్క్రైబ్ చేయవచ్చు.




1) మీరు ఏ శిష్టకరణం వాట్సప్ గ్రూప్లో మెంబర్ కాకపోతే మీ పర్సనల్ వాట్సప్ నెంబరుకు ప్రతి నెలా లేఖను పంపగలము. ఈ విషయమై సదాశివుని లక్ష్మణరావును 92477 83307 నెంబరులో సంప్రదించవచ్చు.

2) మీకు వాట్సప్ నెంబర్ లేకపోతే మీ పర్సనల్ ఈమెయిల్ కు ప్రతి నెలా లేఖను పంపగలము. ప్రస్తుతం మేము మా వద్ద రిజిస్టర్ చేసుకున్న 19 మంది ఇమెయిల్ సబ్స్క్రైబ్లకు పంపుతున్నాము. ఈ విషయమై lekha@skiv.online కు ఇమెయిల్ పంపండి.

ఇదే కాక ప్రతి నెలా శిష్టకరణం ఐక్యవేదిక ఫేస్ బుక్ పేజీ లో మరియు వెబ్ సైట్ ఆర్కైవ్స్ లో కూడా శిష్టకరణం లేఖను పోస్ట్ చేయడం మీరు గమనించవచ్చు.

# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక బృందం

| | బృంద సభ్యులు | | లేఖ వార్తాపత్రిక | లేఖ అవార్డ్స్ | టెక్నాలజీ & సోషల్ మీడియా | స్పోర్ట్స్ & ఇతర కార్యకలాపాలు |
|---|---|---|---|---|---|---|
|  | ఎస్ నరహరినాథ్ | 9881403533 | వ్యవస్థాపక ప్రచురణకర్త | ప్రాజెక్ట్ డైరెక్టర్ | ప్రోగ్రామ్ మేనేజర్ | స్పోర్ట్స్ |
|  | దశమంత్రి నరేష్ | 9640567625 | కరెస్పాండంట్ | ఫైనాన్స్ డైరెక్టర్ | టీమ్ కో-ఆర్డినేటర్ | స్పోర్ట్స్, వివాహ వేదిక |
|  | నరసింహారావు మంత్రి | 8712715448 | ఉప సంపాదకులు | వెన్యూ డైరెక్టర్ | | |
|  | రవి కరకవలస | 9652233372 | ఉప సంపాదకులు | నామినేషన్స్ డైరెక్టర్ | సాంకేతిక సలహాదారు | |
|  | సురేష్ డబ్బీరు | 9674974097 | | ప్రెజెంటేషన్ డైరెక్టర్ | ఆడియో విజువల్ సపోర్ట్ | |
|  | జేవీ చంద్రబాబు | 8074800939 | ముఖ్య సంపాదకులు | పీఆర్ డైరెక్టర్ | | |
|  | వందన ఆదివిష్ణు | 8056018566 | ముఖ్య ప్రచురణకర్త | అజెండా; యాంకరింగ్ | Content Visualizer | |
|  | దశమంతరావు శిల్ప | 9933398792 | ఉప ప్రచురణ కర్త | బ్రాండింగ్; యాంకరింగ్ | కంటెంట్ విజువలైజర్ | |
|  | ఆర్తి పట్నాయక్ | 8319111213 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | | |
|  | ఎంపీ అనురాధ | 8639212927 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
|  | మంత్రి బాల గంగాధర్ | 9046786101 | కరెస్పాండంట్ | జర్నీ డైరెక్టర్ | | |
|  | శ్రీనివాస లుంబూరు | 7869479400 | కరెస్పాండంట్ | | | |
|  | అవిలాల శ్రీధర్ | 7075735811 | కరెస్పాండంట్ | | | |
|  | సదాశివుని లక్ష్మణ రావు | 9247783307 | గౌరవ సంపాదకులు | ప్రధాన జ్యూరీ | | |
|  | చౌదరి ప్రసాద్ | 9482549472 | ముఖ్య సలహాదారు | ప్రధాన జ్యూరీ | | |
|  | రాజేష్ అంపోలు | 9476482182 | | కంటెంట్ క్రియేటర్ | సోషియల్ మీడియా అడ్మిన్. | |
|  | భరత్ వికాస్ నౌపాడ | 8297671717 | | జర్నీ కో-ఆర్డినేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
|  | దశమంత్రి హేమంత్ | 7075564676 | | ఈవెంట్ అకౌంటెంట్ | | స్పోర్ట్స్, ట్రస్ట్ అకౌంటెంట్ |
|  | చంద్రమౌళి డబ్బీరు | 7013942649 | | హాస్పిటాలిటీ డైరెక్టర్ | కంటెంట్ క్రియేటర్ | |
|  | హర్షవర్ధన్ ఉరిటి | 9704284864 | | ఎగ్జిక్యూటివ్ - లాజిస్టిక్స్ | | స్పోర్ట్స్ రికార్డుల నిర్వహణ |
|  | ఆశిష్ బెహరా | 90523 35539 | | ఎగ్జిక్యూటివ్ - బ్రాండింగ్ | | స్పోర్ట్స్ బ్రాండింగ్ |
|  | కిరణ్ శ్రీనివాస్ కె | 8008004464 | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
|  | చక్రపాణి డి | 9848022246 | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
|  | విజయ్ శేఖర్ కె | 9032406513 | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
|  | అరుణ్ కుమార్ పై | 9848036251 | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
|  | మురళి బి | 8501858914 | | | | కెరీర్ హెల్ప్ |
|  | బీవీ రమణ ప్రసాద్ | 87591 33333 | | | | ప్రధాన ప్యాట్రన్ |
